# ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ, ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వివరించారు. ఇక, అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళుతోందని అన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా అంతరిక్ష దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది తొలిసారి అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని మోదీ వివరించారు. గతంలో లేని విధంగా ఇప్పుడు స్పేస్ సైన్స్ పట్ల యువత ఆకర్షితమవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రావాలన్న పిలుపుతో యువత నుంచి స్పందన వచ్చిందని, క్రియాశీల రాజకీయాల వైపు యువత మొగ్గుచూపుతోందని ప్రధాని వెల్లడించారు. ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామని, ఆ పిలుపును అందుకుని ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించారని వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది ఒక సామాజిక ఉత్సవంగా మారిందని తెలిపారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, రాజకీయ నేపథ్యం లేకున్నా స్వాతంత్ర్యం కోసం పోరాడారని వెల్లడించారు. ఇప్పుడు వికసిత భారత్ సాకారానికి కూడా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని చాటాలని మోదీ పిలుపునిచ్చారు.

# మంకీపాక్స్ నిర్ధారణ కిట్ ఉత్పత్తి చేసిన ఏపీ మెడ్‌టెక్

మొదటి పేజి తరువాయి

కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి అవసరమైన అనేక దేశీయ ఉత్పత్తులను అందించిన మెడ్‌టెక్ జోన్ తాజాగా మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తొలి ఆర్టీ %-% పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. తమ భాగస్వామ్య ట్రాన్సేషియా డయాగ్నస్టిక్స్ ప్రైవేటు లిమిటెడ్‌తో కలిసి ఎర్బాఎండీఎక్స్ మంకీపాక్స్ ఆర్టీ %-% పీసీఆర్ పేరుతో ఈ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఎంపాక్స్ నిర్ధారణకు దేశీయంగా రూపొందించిన తొలి టెస్టింగ్ కిట్ ఇదేనని శనివారం మెడ్‌టెక్ ప్రకటించింది. ఈ కిట్ కు ఐసీఎంఆర్, సీడీఎస్‌సీవో నుండి అత్యవసర అంగీకారం లభించినట్లు సంస్థ ప్రకటించింది. ఆరోగ్య రంగంలో మన దేశ ప్రతిభకు ఇదే తార్కాణమని మెడ్‌టెక్ సీఈవో జితేంద్ర శర్మ తెలిపారు. రెండు వారాల్లో ఈ కిట్ ను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# ప్రధాని మోదీకి పాక్ ఆహ్వానం.. ఎందుకంటే?

మొదటి పేజి తరువాయి

వచ్చే అక్టోబర్ లో నిర్వహించబోయే కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సీహెచ్ జీ) సమావేశంలో పాల్గొనేందుకు రావాలని కోరింది. మోదీతో సహా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో)కు చెందిన ఇతర నేతలనూ పిలిచింది. ఈ సదస్సును ఇస్లామాబాద్ లో నిర్వహించేందుకు పాక్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గతేడాది ఈ సమావేశం బిష్కెక్ లో జరగగా.. విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు.

ఏమిటీ సీహెచ్ జీ..

ప్రాంతీయ భద్రత, మధ్య ఆసియా దేశాలతో సహకారం వంటి అంశాల పర్యవేక్షణకు ఏర్పాటైందే కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సీహెచ్ జీ). రష్యా, చైనా నేతృత్వంలోని సీహెచ్‌జీలో భారత్, పాక్ సభ్యులుగా ఉన్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ దీనికి అధ్యక్షత వహిస్తోంది. అక్టోబర్ 15-16 తేదీల్లో సీహెచ్ జీ శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ప్రత్యక్షంగా పాల్గొనే వీలు కుదరని నేతల కోసం వర్చువల్ విధానం ఏర్పాటు చేస్తారా లేదా అనేది పాక్ ఇంకా వెల్లడించలేదు.

మోదీ సుముఖంగా లేరట..

పాకిస్థాన్ తో అంతంత మాత్రంగానే ఉన్న సంబంధాలు, అక్కడ భద్రతా ఏర్పాట్లపై అనుమానాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ సదస్సుకు హాజరయ్యేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఈసారి కూడా విదేశాంగ మంత్రి జైశంకర్ ను పంపించే అవకాశం ఉందని అనధికారిక సమాచారం. అయితే, జమ్మూలో ఇటీవలి ఉగ్రదాడుల నేపథ్యంలో విదేశాంగ మంత్రి భద్రతపై నిఘా వర్గాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. 2015లో అప్పటి మన విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్ లో పర్యటించారు. అదే చివరి పర్యటన. ఆ తర్వాత భారత్ నుంచి కేంద్రంలోని పెద్దలు ఎవరూ పాక్ లో పర్యటించలేదు.

# హెజ్బొల్లా టార్గెట్ గా లెబనాన్ పై రాకెట్ల వర్షం కురిపించిన ఇజ్రాయెల్

మొదటి పేజి తరువాయి

వంద ఫైటర్ జెట్లతో రాకెట్ల వర్షం కురిపించింది. లెబనాన్ లోని హెజ్బొల్లా రాకెట్ లాంఛర్ బారెల్స్ ను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. ప్రతీకారంగా ఇజ్రాయెల్ పైకి 320 క్షిపణులను ప్రయోగించినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. అయితే, ఈ క్షిపణులను తాము మధ్యలోనే కూల్చేశామని ఇజ్రాయెల్ వివరణ ఇచ్చింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. తమపై దాడి చేస్తే రెట్టింపు స్థాయిలో ప్రతిదాడి చేస్తామని హెచ్చరిస్తూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, హెజ్బొల్లా దాడుల నేపథ్యంలో దేశంలో 48 గంటల ఎమర్జెన్సీ ప్రకటించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్ ప్రకటించారు. మరోవైపు, కైరోలో బంధీల విడుదలకు సంబంధించి నిఘా సంస్థల ప్రతినిధులు మొసాద్, షిన్ బెట్ చీఫ్ లు చర్చలకు వెళ్లారు.

ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారం..

తమ నేత ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారంగా తొలివిడత దాడిని మొదలుపెట్టినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. ఇజ్రాయెల్ లోని 11 స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించినట్లు వివరించింది. కాగా, సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా విషయంలో హెజ్బొల్లాకు ఇరాన్ పూర్తి సహకారం అందిస్తున్నట్లు సమాచారం. సిరియా పాలకులు కూడా హెజ్బొల్లాకు అండగా ఉన్నట్లు అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. 2022 లో జరిగిన లెబనాన్ పార్లమెంట్ ఎన్నికల్లో హెజ్బొల్లా సంస్థ 13 సీట్లు గెలుచుకుంది. అయితే, హెజ్బొల్లాను అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

## రాజధాని అమరావతి ప్రాంతంలో 4 మెగా పార్కులు : మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

నాలుగు మెగా పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ లక్ష్మీ పార్థసారథి భాస్కర్‌తో కలిసి ఆయన శనివారం ఏడీసీ అభివృద్ధి చేసిన వెంకటపాలెం నర్సరీ, శాఖమూరు సెంట్రల్ పార్కులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిలో ఆహ్లాదకరమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజధానికి వచ్చే వారికి ఆహ్లాదాన్ని పంచేందుకు బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో పర్యాటక ప్రాజెక్టులను చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఆరు నెలల్లో రాజధానిలో నాలుగు పెద్ద పార్కులు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 300 ఎకరాల్లో శాఖమూరులో సెంట్రల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.శాఖమూరు, అనంతవరం, నీరుకొండ ప్రాంతాల్లో సుందరమైన రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. శాఖమూరు సెంట్రల్ పార్క్‌లో బోటింగ్‌కు అనువుగా 50 ఎకరాల్లో రిజర్వాయర్‌ను నిర్మించి పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీరుకొండలో 500 ఎకరాల్లో వాటర్ లేక్స్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సచివాలయం ముందు 21 ఎకరాల్లో మల్కాపురం పార్కులను ఏర్పాటు చేసి వీటిలో విభిన్న రకాల ఔషధ మొక్కలను పెంచుతున్నామని మంత్రి నారాయణ వివరించారు.

# నేరాలకు పాల్పడేవారికి ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

మోదీ గట్టి హెచ్చరిక చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా చట్టాలను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని అన్నారు. "మహిళల భద్రత చాలా ముఖ్యం. మహిళలపై జరిగే నేరాలు క్షమించరానివి. ఈ విషయాన్ని నేను మరోసారి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతాను. దోషులు ఎవరైనా సరే వారిని విడిచిపెట్టొద్దు" అని అన్నారు. కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనతో పాటు కొన్ని వారాల దేశవ్యాప్తంగా మహిళలపై వెలుగుచూస్తున్న నేరాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో జరిగిన 'లాఖ్‌పతీ దీదీస్ సమ్మేళన్' కార్యక్రమంలో పాల్గొని మోదీ ప్రసంగించారు. ఏడాదికి లక్ష రూపాయలకు పైగా ఆదాయం ఆర్జిస్తున్న 'లాఖ్‌పతి దీదీస్'తో (స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు) మోదీ ముచ్చటించారు. తన మూడవ దఫా ప్రభుత్వంలో కొత్తగా 11 లక్షల మంది లాఖ్‌పతి దీదీలుగా మారారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయంసహాయక సంఘాలకు రుణ పంపిణీ కోసం రూ. 5,000 కోట్ల బ్యాంకు నిధులను విడుదల చేశారు. ఈ భారీ మొత్తం 2.35 లక్షల స్వయం సహాయక సంఘాలకు చెందిన 25.8 లక్షల మంది సభ్యులకు పంపిణీ చేయనున్నారు. కాగా ఏడాదికి రూ.లక్షకు పైగా ఆదాయం పొందుతున్న మరో 3 కోట్ల మంది 'లాఖ్‌పతి దీదీ'లను తయారు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 'లాఖ్‌పతీ దీదీస్ సమ్మేళన్' కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని నిర్మాణానికి కౌంట్ డౌన్

మొదటి పేజి తరువాయి



కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అమరావతి. ఈ టర్మ్ కంప్లీట్ అయ్యేలోగా అమరావతిని పూర్తి చేయాలని కూడా గట్టిగా నిర్ణయించుకుంది అని అంటున్నారు. అమరావతి రాజధానిని నిర్మించిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని కూడా చంద్రబాబు పట్టుదల మీద ఉన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత డే వన్ నుంచి ఆయన ఇదే పని మీద ఉన్నారు. ఈ విషయంలో కేంద్ర పెద్దలను ఒప్పించారు. ప్రపంచ బ్యాంకు నుంచి రుణాన్ని భారీ ఎత్తున పొందగలిగారు. ఇక అమరావతి రాజధాని నిర్మాణానికి వడివడిగానే అడుగులు పడుతున్నాయి. ఆర్థికంగా దన్ను ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉండడంతో అమరావతికి పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నాయి. దానికి తోడు చంద్రబాబు పలుకుబడితో కూడా అనేక పరిశ్రమలకు అమరావతి బాట పట్టనున్నాయి. అమరావతికి ఒక రూట్ వేస్తే చాలు అభివృద్ధి అందుకుంటుంది అన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని మీద మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలే చేశారు. తొందరలోనే రాజధాని పనులు మొదలవుతాయని ఆయన ఒక శుభవార్తను అందించారు. అమరావతి రాజధాని పూర్తికి అరవై వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని నారాయణ చెప్పారు. ఈ మొత్తం నిధులు సరిపోతాయని ఆయన భావిస్తున్నారు. అయితే గతంలో లక్ష కోట్ల రూపాయలు అమరావతి రాజధానికి కావాలని గత టీడీపీ ప్రభుత్వం అంచనాలు వేసిన సంగతి విధితమే. ఇపుడు మరో అయిదేళ్ళ కాలం గడచిపోయింది కాబట్టి ఆ అంచనా వ్యయం కూడా భారీగా పెరగాలి. కానీ మంత్రి నారాయణ చెబుతున్న దానిని బట్టి చూస్తే సగానికి సగం బడ్జెట్ తగ్గిపోయింది. మరి దానికి కారణం ఏమిటి అన్నది తెలియాల్సి ఉంది. అమరావతికి సంబంధించి గత డిజైన్ల మేరకే ముందుకు సాగుతున్నారా లేక వేరే వారికి ఆ బాధ్యతలు అప్పగించి ప్రభుత్వం తాను అనుకున్న విధంగా నిర్మాణం పనులు పూర్తి చేస్తుందా అన్న చర్చ కూడా ఉంది. ఇంకో వైపు చూస్తే అమరావతిలో అయిదు వందల ఎకరాలతో అతి భారీ పార్క్ ని ఏర్పాటు చేస్తున్నారు. మూడు వందల ఏకరాలతో మరో భారీ పార్క్ ని నిర్మిస్తున్నారు. అంతే కాదు ఇంకో రెండు భారీ పార్కులకు కూడా డిజైన్లలో చోటు ఇచ్చారు. ఇలా చూస్తే కనుక అమరావతి రాజధాని గ్రీన్ అండ్ క్లీన్ గా కూల్ గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు అని అంటున్నారు. అమరావతి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని కూడా ప్రభుత్వం అంటోంది. అమరావతి రాజధాని నిర్మాణాన్ని ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీన ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధం అవుతోంది 2028 డిసెంబర్ నాటికి అమరావతి రాజధాని పూర్తి అవుతుందని నారాయణ మాటలను బట్టి అర్థం అవుతోంది. ఏది ఏమైనా అమరావతి రాజధానికి అన్నీ శుభ శకునములే అని కలసి వస్తున్నాయి. దాంతో ఏపీకి నవ రాజధాని నిర్మాణం కావడానికి కౌంట్ డౌన్ మొదలైంది. అంతే కాదు అమరావతిని ప్రపంచ రాజధానిగా తీర్చిదిద్దడానికి టీడీపీ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. దాంతో రానున్న కాలంలో సంపద అంతా అమరావతి నుంచే రావచ్చు. ఏపీకి గ్రోత్ ఇంజన్ అంటే అమరావతి అని చెప్పుకునే రోజు వస్తుందని అంటున్నారు.

# రేవంత్ రెడ్డిలో రెండో కోణం ... నెక్స్ట్ ఆయనేనట ?



హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్రం ఏర్పా డ్డాక కానీ అంతకు ముందు కానీ ఏ సీఎం సాహసించని విధంగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత డేరింగ్ స్టెప్ తీసుకున్నారు. దాంతో రేవంత్ రెడ్డి మీద నెటిజన్లతో పాటు హైదరాబాద్ పౌరులు అంతా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఆడు మగాడ్రా బుజ్జీ అన్న పాపులర్ సినీ డైలాగుని రేవంత్ కి ట్యాగ్ చేసి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. హైదరాబాద్ అంటే పీస్ ఫుల్ సిటీ. కూల్ సిటీ. అన్ని కాలాలలోనూ ఆహ్లాదకరంగా ఉండే సిటీ. అలాంటి హైదరాబాద్ లో ఇపుడు చినుకు పడితే చాలు చిత్తడి అవుతోంది. అంతే కాదు ఏ మాత్రం భారీ వాన కురిసినా నీళ్ళు అన్నీ ఇళ్లలోకే పోతున్నాయి. ఎటు చూసినా ఆక్రమణల వల్లనే ఇలా జరుగుతోంది అని అందరికీ తెలుసు. చెరువులూ నాలాలు అన్నీ కూడా కబ్జాకు గురి అయిపోతున్నాయి. నీరు పల్లమెరుగు అంటే అది హైదరాబాద్ లో మాత్రం ఉత్త మాటే అవుతోంది. వాన పడితే వచ్చిన నీటికి దారి లేక జలఖడ్గంగా మారి జనం ప్రాణాలనే తీస్తోంది. ఈ నేపథ్యంలో చాలా అక్రమాలు పెద్దలవి ఉన్నాయని తెలిసి ఏ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోలేకపోయింది. దాంతో రేవంత్ రెడ్డి డేరింగ్ స్టెప్ తీసుకున్నారు. ప్రముఖ హీరో అన్నది కూడా చూడకుండా ఎన్ కన్వెన్షన్ ని కూల్చేశారు. దానికి కారణం కబ్జాలు ఉన్నాయని భావించడమే. అంతే కాదు ఈ విధంగా ఆయన ఒక గట్టి సందేశం పంపించారు. ఎవరైనా ఎలాంటి ఆక్రమణలు చేయాలనుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదరదు అన్నదే ఈ సందేశం. అంతే కాదు రేవంత్ రెడ్డి ఎన్ కన్వెన్షన్ విషయంలో దాదాపుగా పదేళ్ల నుంచి పోరాడుతున్నారు. ఆయన కేసీఆర్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేగా ఉండడంతో సభలోనే ప్రస్తావించారు. అది కేసీఆర్ సర్కార్ వల్ల కాలేదు. అందుకే రేవంత్ రెడ్డి వల్లనే జరిగింది అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఎవరూ చేయలేరు అన్న పనిని చేసి చూపించడమే పనిగా పెట్టుకున్న రేవంత్ రెడ్డి తాజాగా మరింత మందిని హైడ్రా లిస్ట్ లో పెట్టారు అని అంటున్నారు అందులో బీఆర్ఎస్ కి చెందిన మాజీ మంత్రి మల్లారెడ్డి పేరు కూడా ఉందని అంటున్నారు. ఆయన కూడా చెరువులు నాలాలు అన్నీ ఆక్రమించే వర్శిటీలు ఆసుపత్రులు వంటివి కట్టారని ఆరోపణలు ఉన్నాయి. దాంతో హైడ్రా కన్ను ఆ వైపు ఉందని చెబుతున్నారు. అంతే కాదు మరో బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వరరెడ్డి మీద కేసు నమోదు అయింది అని అంటున్నారు. ఆయనకు సంబంధించిన ఒక యూనివర్శిటీని బఫర్ జోన్ లోనే నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. ఇలా చూస్తే చాలా మంది ఉన్నారని అంటున్నారు. ఎంతటి వారు అయినా తగ్గేది లేదు అన్నట్లుగా రేవంత్ రెడ్డి ఇస్తున్న ఈ సందేశం భాగ్యనగరానికి భాగ్యం తెచ్చేదిలా ఉంటుందని అంటున్నారు. గత కొన్నేళ్ళుగా హైదరాబాద్ చుట్టు పక్కనా దురాక్రమణలతో వానొస్తే నరకం చూస్తున్న వారికి ఇక మీదట కొత్త అనుభవం కనిపిస్తుంది అని అంటున్నారు. అంతే కాదు హైదరాబాద్ అభివృద్ధి మీదనే ఇప్పటిదాకామంత్రులు అందరు ముఖ్య దృష్టి పెట్టారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం అభివృద్ధితో పాటు ఆక్రమణల మీద కూడా పెట్టారని అంటున్నారు. ఈ రెండవ కోణంలో ఎవరూ చూడలేదు కాబట్టే రేవంత్ ఈజ్ వెరీ స్పెషల్ అని అంతా అంటున్నారు. ఇపుడు హైదరాబాద్ లోని మధ్యతరగతి, సగటు జీవులు ఉద్యోగ వర్గాల అభిమానాన్ని ఒక్కసారిగా రేవంత్ రెడ్డి సాధించారు అని అంటున్నారు.

# రాష్ట్రంలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయి

హైదరాబాద్: ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో బాధ పడుతున్నారని, పిట్టల్లాగా ప్రజలు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయన్నారు. డెంగ్యూ కేసులపై ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా చేయలేదని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో మందులు లేవున్నారు. ప్రజారోగ్యం కంటే ఏదైనా ముఖ్యమైనది ఉన్నదా అని ప్రశ్నించారు.

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని చెప్పారు. డెంగ్యూపై సమీక్ష చేయకుండా.. విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ రాజకీయాలకు రేవంత్ సర్కార్ తెరలేపిందన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా నడుస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఇంబ్బంది పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీమకు కూడా హాని చేయని కుటుంబం పల్లా రాజేశ్వర్‌రెడ్డిదన్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత తప్పుంటే కూలగొట్టాలన్నారు. రాజకీయంగా పల్లాను ఎదుర్కోలేక ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో పల్లా భూములు లేవని ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు నివేదికలు ఇచ్చాయి. జిల్లా కలెక్టర్ కూడా ఎన్‌వోసీ జారీచేశారు. హెచ్ఎండీఏ అనుమతితోనే కాలేజీ నిర్మాణం చేశారు. రికార్డులు పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ ప్రేరిత విషయాల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని చెప్పారు.

విద్యా సంస్థలు, దవాఖానలపై రాజకీయ కక్షలు ఎందుకని ప్రశ్నించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అక్రమంగా ఆరు కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కాలేజీలకు సీట్లు పెంచారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కాలేజీలకు మాత్రం సీట్లు తగ్గించారని వెల్లడించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయంగా కక్ష సాధించడం మంచిదికాదన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉద్యమ నాయకుడని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేసినటువంటి నాయకుడు. ఉద్యమంలో పోరాటం చేసి ఎన్నో కేసులు అయ్యి అరెస్టు అయ్యాడు. ఆనాడు ప్రభుత్వంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ప్రజల పక్షాన ఒక నిబద్ధత కలిగిన నిజాయితీ గలిగిన ప్రజా ప్రతినిధిగా ఒక కార్యకర్తగా, ఒక ఉద్యమ నాయకుడిగా పనిచేశారు. కొంతమంది ఎమ్మెల్యేలను టార్గెట్ పెట్టుకొని కండువా కప్పుకోండి లేకపోతే మిమ్మల్ని ఇబ్బంది పెడతాం, మీ మీద అక్రమ కేసులు పెడతాం, మీ ఆస్తులు కూల్చేస్తాం అనే ధోరణితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నది. పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మీద అక్రమ మైనింగ్ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. రూ.300 కోట్ల ఫైన్ కట్టాలి అని నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగానే అన్ని మర్చిపోయారు, కేసులు కూడా ఆటకెక్కాయని చెప్పారు. రుణమాఫీ పేరుతో మంత్రులు రోజుకో మాట మాట్లాడుతున్నారని చెప్పారు. సాంకేతిక కారణాల పేరుతో మంత్రులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీపై పెట్టిన గడువలన్నీ జోక్ అయ్యాయని ఎద్దేవాచేశారు.

ప్లానింగ్ లేక కుంటిసాకులు చెబుతున్నారని వెల్లడించారు. ఆర్మూర్‌లో రైతులు భారీ ధర్నా చేపట్టారని, తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుల విషయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు.

అప్పుల విషయంలో ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఆస్తుల కలప్పన చేశామని, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించామన్నారు. రూ.72 వేల కోట్లు రైతుబంధు ఇచ్చామని తెలిపారు. అప్పుల పేర్లు చెప్పి తప్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అలవికాని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారు. ఎనిమిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.68 వేల కోట్లు అప్పులు చేసింది. రేవంత్ రెడ్డికి అప్పుల గురించి మాట్లాడే హక్కుందా అని నిలదీశారు. రాష్ట్రం సమస్యల వలయంలో ఉంటే మీరు ఢిల్లీ ప్రయాణాలు చేస్తున్నారు. రాత్రికిరాత్రి వచ్చి ప్రతిపక్షాలపై దాడులు చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు.

# బలమైన సామాజిక వర్గం మద్దతు కోసం జగన్ ?


మొదటి పేజి తరువాయి

అయితే ప్రతీ పార్టీకీ బేస్ ఓటు బ్యాంక్ ఉంటుంది. అలాగే బ్యాక్ గ్రౌండ్ నుంచి మద్దతు ఇచ్చే గట్టి సామాజిక వర్గం ఉంటుంది. దాంతో ఆయా పార్టీలు మిగిలిన సామాజిక వర్గాలను కూడా ఆకట్టుకుని అన్నింటికీ ఒక గొడుగు కిందకు తెచ్చుకుంటే అధికార పీఠం కైవశం అవుతుంది. ఉమ్మడి ఏపీలో చూస్తే కాంగ్రెస్ కి చిరకాలంగా రెడ్డి సామాజిక వర్గం మద్దతు ఉంటూ వచ్చింది. విభజన తరువాత కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొన్నా పదేళ్ల తరువాత తిరిగి తెలం గాణాలో అధికారాన్ని చేపట్టింది. దాని వెనక రెడ్డి సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు ఉంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.

ఇక ఏపీలో చూస్తే కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి 2011లో జగన్ పార్టీ పెట్టినపుడు బలమైన రెడ్డి సామాజిక వర్గం ఆయన వెంట నిలిచింది. ఆ మద్దతు పూర్తి స్థాయిలో కొనసాగడంతో వైసీపీ అద్భుతాలను రాజకీయంగా క్రియేట్ చేయగలిగింది. అప్పటికి దశాబ్దాల కాలంగా జనంలో ఉంటూ బలమైన పార్టీగా ఉన్న టీడీపీని ఢీ కొట్టి వైసీపీ అధికారం దక్కించుకుంది అంటే వెనక దన్ను కూడా కారణం. అయితే 2019 నుంచి 2024 మధ్య సాగిన వైసీపీ అయిదేళ్ల పాలనలో రెడ్లు చాలా ఇబ్బంది పడ్డారు అని చెబుతారు. వారు ఆశించిన విధంగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఇతరత్రా ఏ విధమైన ప్రయోజనాలూ వైసీపీ ప్రభుత్వం నుంచి దక్కలేదు. పైగా వైసీపీ రూపొందించిన కొన్ని పాలసీల వల్ల రెడ్లు ఆర్థికంగా దెబ్బతిన్నారు అని కూడా చెప్పుకున్నారు. ముఖ్యంగా విద్యారంగం రియల్ ఎస్టేట్ రంగం, కాంట్రాక్టింగ్ రంగంలో రెడ్లు పూర్తిగా దెబ్బ తిన్నారు అని అంటున్నారు. ఈ మొత్తం పరిణామాలకు తోడు వైసీపీ అమలు చేసిన సోషల్ ఇంజనీరింగ్ పుణ్యమాని రాజకీయంగా రెడ్లు పూర్తిగా నష్టపోయారు అని అంటున్నారు. రెడ్లు వైసీపీని అధికారంలోకి తేవడానికి కారణమైన సంగతి వైసీపీ హై కమాండ్ విస్మరించి తన సొంత ఓటు బ్యాంక్ నిర్మాణం కోసం చేసిన ప్రయత్నాలూ బూమరాంగ్ అయ్యాయి. ఇలా రెండింటికీ వైసీపీ చెడిపోవడంతోనే 2024 ఎన్నికల వేళ వైసీపీ దారుణమైన ఓటమిని మూటకట్టుకుందని అంటున్నారు. అదే సమయంలో టీడీపీకి ఒక బలమైన సామాజిక వర్గం వెంట ఉండి పూర్తిగా సహకరించడం వల్లనే అధికారం దక్కింది అని కూడా చెబుతున్నారు. ఈ మొత్తం అన్ని అంశాలను పూర్తిగా సమీక్షించుకున్న మీదటనే వైసీపీ హై కమాండ్ వచ్చే ఎన్నికల కోసం పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించుకుంది. ఆది నుంచి వైసీపీకి అండగా నిలిచిన బలమైన రెడ్డి సామాజిక వర్గం అండను కూడా ఆ పార్టీ మరోసారి కోరుకుంటోంది. దానికి ఏమి చేయాలన్న దాని మీద కూడా ఫోకస్ పెడుతోంది అని ప్రచారం సాగుతోంది. వైసీపీకి హార్డ్ కోర్ లాంటి రాయలసీమ జిల్లాలు అలాగే రెడ్ల ప్రాబల్యం అధికంగా ఉండే నెల్లూరు జిల్లా 2024 ఎన్నికల్లో హ్యాండ్ ఇచ్చేశాయి. దాంతో రెడ్లను తమ వైపు తెచ్చుకోవడానికి వైసీపీ సిద్ధంగా ఉందని అంటున్నారు. మరి వైసీపీ దగ్గరకు తీస్తామంటే రెడ్లు కూడా ఆలోచిస్తారు కదా. తమ ప్రయోజనాలకు ఏ మేరకు వైసీపీ కాపాడుతుందో ఆ పార్టీ అజెండా ఏమిటి ఏ విధంగా గుర్తింపు ఇస్తుంది అన్నది బేరీజు వేసుకుంటారు కదా అన్న చర్చ కూడా ఉంది. వచ్చే ఎన్నికలు వైసీపీకి చాలా కీలకం. గట్టిగా చెప్పాలంటే చివరి చాన్స్ అని కూడా అంటున్నారు. అన్ని శక్తులూ కూడదీసుకుని వైసీపీని గెలిపించుకోవాల్సి ఉంది అని అంటున్నారు. ఏపీలో టీడీపీ కూటమి మీద వ్యతిరేకత వస్తే గెలుస్తామని అనుకోవడం కూడా భ్రమ అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే వైసీపీ బలమైన రెడ్డి సామాజిక వర్గం మీద ఫోకస్ పెడుతోంది అని ప్రచారం అయితే సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# చెరువులకు పట్టిన చెర విడిపిస్తాం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి వస్తున్నా వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలను కూల గొడుతున్నట్లు తెలిపారు. చెరువులు ఆక్రమించిన వారి భరతం పడతామని హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం హరేకృష్ణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత శేష స్థాపన ఉత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. విధ్వంసానికి పాల్పడితే ప్రకృతి మనమీద కక్ష కడుతుందని వ్యాఖ్యానించారు. అధర్మం ఓడాలంటే యుద్ధం తప్పదన్న శ్రీకృష్ణుడి మాటలే తనకు స్ఫూర్తి అని చెప్పారు. భగవద్గీత బోధనానుసారం చెరువులను కాపాడుతున్నట్లు వెల్లడించారు.

మారథాన్ విజేతలకు బహుమతులు అందజేత

'ఎన్ఎండీసీ హైదరాబాద్' మారథాన్ విజేతలకు సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి మైదానంలో బహుమతులు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. క్రీడా కార్యక్రమాలకే గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్‌ను వినియోగిస్తామని తెలిపారు. 2028 లో జరగబోయే ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లు అత్యధిక పతకాలు సాధించేలా కృషి చేస్తున్నామని వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇక ఖేలో ఇండియా నిర్వహణను తెలంగాణకు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ బిడ్డింగ్‌ను భారత్ గెలిస్తే హైదరాబాద్‌లో గేమ్స్ నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

## భగీరథ కు గట్టు కాలం.... రేగొండి కీ కతకాలం



వికారాబాద్ జిల్లా(గౌతమ్ న్యూస్): పెద్దేముల్ మండల పరిధిలోని రేగొండి, నిలిగడ్డ తాండల్లో భగీరథకు గట్టు కాలం రావడంతో రేగొండి కీ కష్టకాలం తప్పడం లేదు. మండలంలోని దరిగడ్డ ప్రాంతం అయినా తట్టేపల్లి పరిసర 14 గ్రామపంచాయతీలు మరియు రేగొండి పరిసర ప్రతాలు మిషన్ భగీరథ నీటిని మాత్రమే త్రాగుతూ కాలం సాగిస్తున్నారు. అయితే వర్ష కాలంలో మిషన్ భగీరథ కు ముడి నీరు సరిపడక బీపీటీ లోకీ నీరు రావడంలేదు దాంతో గ్రామాలకు నీరు అందక చావు బ్రతులకు మధ్య ప్రజలు కొట్టుమిట్టడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి వెంటనే భగీరథ అధికారులతో చర్చలు జరిపి తెలంగాణ రాష్ట్ర ప్రజల త్రాగు నీటి కష్టాలు దూరం చేయాలని వేడుకుంటున్నారు.

## రుణమాఫీలో రైతుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ!!

### రాజపేట సింగల్ విండో చైర్మన్ రఘు వర్ధన్ రెడ్డి వెల్లడి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీలో వివిధ సాంకేతిక కారణాలవల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వనపర్తి జిల్లా పరిధిలోని రాజపేట సింగల్ విండో సొసైటీ అధ్యక్షులు ఎం ,రఘువర్ధన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయన కృషి చేయడం అభినందనీయం రుణమాఫీలో జరుగుతున్న చిన్న చిన్న పొరపాట్ల వల్ల సాంకేతిక సమస్యలతో పాటు రైతులు రుణమాఫీకి నోచుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కోపరేటివ్ సొసైటీ రాజపేట అధ్యక్షులు నిత్యం రైతు సమస్యల పట్ల కోపరేటివ్ సొసైటీలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులతో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరిస్తూ రుణమాఫీ పొందే విధంగా ఆయన కృషి చేస్తున్నారు, రైతు సమస్యలే తమ లక్ష్యంగా నిరంతరం రైతుల కోసం సొసైటీ చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి కృత నిశ్చయంతో పనిచేయడం పట్ల సింగల్ విండ సోసైటీ పరిధిలోని రైతులు ఆయా గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాజపేట సింగల్ బెడ సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు,

## సీఎం రేవంత్ రెడ్డి పై సర్వత్ర ప్రశంసలు....

### మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.....



మెదక్(గౌతమ్ న్యూస్): అక్రమ కట్టడాలు, డ్రగ్స్, గంజాయి నాణ్యత పరిమాణాలు పాటించని హెూటల్స్ పై సీఎం రేవంత్ రెడ్డి ఉక్కు పాదం ప్రకటిస్తున్న తీరుపై తెలంగాణ ప్రజలు సర్వత్ర ప్రశంసాలు కురిపిస్తున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. హైడ్రా ఉక్కు పాదం మోపి అక్రమ కట్టడాలను కూల్చివేయడం శుభ సూచకమన్నారు. డ్రగ్స్, గంజాయి, పరిశుభ్రత పాటించాలని బడా హెూటల్స్ పై చర్యలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత మరింత రెట్టింపు అయిందని తెలిపారు. అక్రమ కట్టడాలు, డ్రగ్స్ , గంజాయి, బడా హెూటల్స్ పై చర్యలకు సైతం వెనుకాడడానికి సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు అండగా నిలవాలని బుడ్డ భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద కుటుంబనికి అండగా సన్నీ గౌడ్ ఫౌండేషన్

### దాతృత్వం చాటుకున్న చిలువేరు సమ్మయ్య గౌడ్

### ఆటో డ్రైవర్ సురేష్ తండ్రి వీరయ్య దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన సమ్మి గౌడ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని వీరయ్య పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు 8,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి గ్రామస్తులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు. పరామర్శించిన వారు ఎర్రం శెట్టి అశోక్, వల్లందాస్ రవి, తుంపిల్ల వెంకన్న, రాంబాబు, చిట్ల సోమన్న, కొండేటి కళాధర్, బెజ్జం నాగన్న, రబ్బాని, గుంశావళి తదితరులు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



శంషాబాద్ (గౌతమ్ న్యూస్): శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన ఉప్పరి రవి గుండెపోటుతో మరణించారు. తోటి స్నేహితుడు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో తోటి స్నేహితులు తమ స్నేహితుడి కుటుంబానికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శంషాబాద్ మండల పరిధిలోని పాలమకుల గ్రామానికి చెందిన ఉప్పరి రవి గుండెపోటుతో మృతి చెందడంతో పాలమాకుల ప్రభుత్వ పాఠశాల 1994-95 బ్యాచ్ చెందిన తోటి విద్యార్థులు రూ.36వేల ఆర్థిక సహాయాన్ని ఉప్పరి రవి భార్యకు అందజేశారు. తోటి స్నేహితుడు మృతి చెందడంతో స్నేహితుడి భార్యను ఓదార్చి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# వనపర్తి లో బిపి మండల్ జయంతి వేడుకలు!!

### బీసీలకు రిజర్వేషన్లు సాధించిన "బీపీ మండల్" ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిపి మండల్106వ జయంతిని ఘనంగా నిర్వహించారు.మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ (బిపి మండల్) బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత బిపి మండల్ యాదవ్, బిసి రిజర్వేషన్ తెచ్చింది బిపి మండల్ యాదవ్, బీసీల ఆరాధ్యదైవం బిపి మండల్ యాదవ్ బీసీల చైతన్యం తెచ్చిందే బిపి మండల్ యాదవ్ బిపి మండల్ బీహార్ రాష్ట్రంలోని బనారస్ ప్రాంతంలో ఒక సంపన్న యాదవ కులంలో జన్మించాడు 25 వ యేటనే జిల్లా కౌన్సిల్ కి కూడా ఎన్నికయ్యాడు జుడిషియల్ మెజిస్ట్రేట్ గా పనిచేశాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 1952 సంవత్సరంలో మొదటి సారిగా రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు కాంగ్రెస్ పార్టీ నుంచి విభేదించి 1967వ సంవత్సరంలో ఎం ఎస్ పి పార్టీ ఏర్పాటు చేసి 69 ఎమ్మెల్యే సీట్లను గెలిపించుకుని 1968వ సంవత్సరంలో బీహార్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాడు 1977 సంవత్సరంలో జయప్రకాష్ నారాయణ మురార్జీ దేశాయ్ తో త్ కలిసి పని చేశాడు జనతా పార్టీ తరఫున పోటీచేసి గెలుపొందాడు 1979 జనవరి ఒకటో తారీఖున మురార్జీ దేశాయ్ బిపి మండల్ బిసికమిషన్ చైర్మన్ గా నియమించాడు మండల్ కమిషన్ 1980 డిసెంబర్ 31వ తారీఖున ప్రభుత్వానికి నివేదికను 40 అంశాలతో కూడినటువంటి విషయాలను పొందుపరిచి నివేదిక సమర్పించారు,1980 నుండి 1990 వరకు మండల్ కమిషన్ నివేదికను అమలు పరచకుండా అలాగనే ఉంచారు 1993 ఆగస్టు ఏడో తారీఖున విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడుదేశవ్యాప్తంగా ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు అప్పుడు మండల్ కమిషన్ కు అనుకూలంగా వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగాయి బీసీలకు దేశ వ్యాప్తంగా 27 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ కు దక్కింది కానీ ఇంకా 39 అంశాలు ముడిపడి ఉన్నాయి ఇప్పటికైనా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాణం తర్వాత భారత సామాజిక రాజకీయ రగిలించి వేసిన ఘనత బిపి మండల్ కె దక్కింది రాజకీయాల్లో ఉద్యోగ విద్య తదితర రంగాల్లో ప్రాతినిధ్యం లేని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కోసం సాగించిన కృషి చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది మండల్ కమిషన్ నివేదిక లేకుండా జాతీయ బీసీ కమిషన్ రాష్ట్ర బీసీ కమిషన్ గాని లేవు భారత రాజకీయ సామాజిక చరిత్ర నిర్మాణంలో కమిషన్ నివేదిక కీలకంగా ఉన్నది 123వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ ఎస్టీ ఎలాగో ఉన్నదో బీసీ కమిషన్ కూడా రాజ్యాంగ ఏర్పాటు విస్తృత అధికారాలు కల్పించారు ఇది మండల్ యాదవ్ యొక్క యొక్క గొప్పదనము గౌతమ బుద్ధుడు సంతు రవి దాస్ భక్త కబీర్ బసవేశ్వరుడు వీరబ్రహ్మేంద్ర స్వామి మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే నారాయణ గురు పెరియార్ రామస్వామి నాయకర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పండుగ సాయన్న కాన్షీరామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తితో దళిత బహుజనులు అందరూ రాజ్యాధికారం కోసం పోరాటాలు కొనసాగించాలని అందుకయ్యే విద్యను చదువుకోవాలని అప్పుడే సామాజిక న్యాయం దక్కుతుందని ఆయన అన్నారు, ఎస్సీ ఎస్టీ బిసి బహుజనుల అందరూ రాజ్యాధికారం కోసం కృషి చేయాలని బహుజన రాజ్యం ఏర్పాటు కోసం బహుజనులు అంతా కలిసి రావాలని బహుజన రాజ్యం ఏర్పడినపుడు ఈ రిజర్వేషన్ల వ్యవస్థ ఉందని ఎవరు ఎంత మందిమో వారికి అంత వాటా దక్కే టట్లు బహుజన ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ తెలిపారు చేశారు ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరి రాజాచారి కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ప్రజా గాయకుడు బాలెమియా కళాకారుడు పానుగంటి ఏసోఫ్ దండోరా రాష్ట్రనాయకుడు తగవుల వెంకటస్వామి. యుటిఎఫ్ జిల్లా నాయకుడు వెంకటేష్ ఎం ఈ ఎఫ్ నాయకులు నరసింహ ధర్మ ఉపాధ్యాయ సంఘం నాయకులు. వెంకటస్వామి కురువయాద సంఘం నాయకులు బక్కయ్య బోయ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులునాయకులు కృష్ణయ్య నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు విజయకుమార్ మాల మహానాడు సంఘం నాయకులు రంగస్వామి దళిత సంఘం నాయకుడు దేవని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ,

# డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం!!

### మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య చెప్పారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు ఒకటవ బ్లాక్ నుండి తొమ్మిదవ బ్లాక్ వరకే వస్తున్నాయని, మిగతా 18 బ్లాకులకు మంచినీటి సౌకర్యం లేదని వారి దృష్టికి తెచ్చారు. కాలనీలో వీధిలైట్లు లేక చీకటి మయంగా మారిందని, దీంతో పాములు, తేళ్లు,




విష సర్పాలతో ఆందోళన చెందుతున్నామని చెప్పారు. శ్రీ చైతన్య స్కూల్ నుండి మూడవ బ్లాక్ వరకు ప్రధాన రహదారిని మరమ్మతు పనులు చేయాలని, కాలనీలోని అంతర్గతంగా ఉన్న రోడ్లకు సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారిందని, పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పేదలకు, రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిందని చెప్పారు. కాలనీలో సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేయకుండా మరిచిపోయారని, దీంతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంటనే డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తేవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి.మునీరుద్దీన్, సర్దార్ ఖాన్, మండ్ల రాజు, ఎండి.నిరంజన్, వనగంటి రమేష్, రవికుమార్ చారి, వినోద్ చారి, ఖాజా, నరసింహ, రియాజ్, గిరి, వెంకటేష్, శ్రీను, రాజేశ్వరి, విష్ణు, శేఖర్ గౌడ్, మహమ్మద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# పేద,సాదారణ ప్రజలకు తప్పనున్న తిప్పలు

### చనిపోయిన వారిని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితంగా ఇంటి వద్దకు తీసుకెళ్లనున్న పార్థివ వాహనం.

### ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్.



ఏటూరునాగారం (ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని ఎంజీఎం ఆసుపత్రి నుండి మొదలుకొనిములుగు,భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం, హన్మకొండ, జిల్లా ఆసుపత్రులకు మనం ఏదో ఆరోగ్య సమస్యల మీద, మనమో, లేక మన బంధువులూ ఎవరికైనా ఎలాంటి అత్యవసర సేవలకై చిన్నా ఆసుపత్రుల నుండి జిల్లా ,ఆ పైన ఉన్న ఆసుపత్రిలో దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే వారి పార్థివ దేహాన్ని ఇంటికి తరలించడానికి ఒకానొక సందర్భంలో చేతిలో రూపాయి ఉండదు అయిన ఏదైనా ప్రయివేటు వాహనాన్ని మాట్లాడుకునితీసుకురావాలంటే వేల రూపాయల చెల్లించాల్సి వస్తుంది కానీ జీవికె ఈ ఎమ్ ఆర్ ఐ హైదరాబాద్ సంస్థ వారు మారూ మూల ఏజెన్సీ చివరి ప్రాంత ప్రజలకు ఉచితంగా శవాలను తరలించడానికి ములుగు జిల్లా ఆసుపత్రి,ఎంజీఎం ,భూపాలపల్లి లో ఒక్కొక్క పార్థివ వాహనాలను సిద్ధం చేసింది, ఐటిడిఎ పరిధిలోని ప్రాథమిక,కమ్యూనిటీ,జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఎవరైనా చనిపోయినవాళ్ళు ఉంటే వారు సంబంధిత వాహన నిర్వహణాధికారికి సమాచారం ఇవ్వగా స్వంత జిల్లాల నుండి పక్క జిల్లాల వరకు ఉచితంగా తీసుకెళ్తారని ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలంతా ఈ ఉచిత పార్థివ వాహనాలనువినియోగించుకోవడానికి 108 కి కాల్ చేసి సమాచారం ఇవ్వొచ్చు లేదా 9121232224 కి కాల్ చేసిన ములుగు జిల్లా నుండి ఎక్కడికైనా వాహనాలు సమకురుస్తామని అన్నారు.

**సంపాదించాల్సిన నంబర్లు:**

ఎంజీఎం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఎక్కడికైనా తీసుకెళ్లడానికి 9121108726 కి సంప్రదించాలి,హన్మకొండ జిఎంహెచ్నుండి9492743413 భూపాలపల్లినుండి9154269788 కి సంప్రదించాలి, ములుగు జిల్లా నుండి మొదలుకొని భద్రాద్రి కొత్తగూడెం వరకు కి 9121232224 సమాచారం ఇస్తే మీకు ఉచిత పార్థివ వాహనాలను పంపిస్తామని ములుగు జిల్లా108,102,1962 పార్థివ వాహనాల ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ తెలిపారు, ప్రజలు ఈ ఉచిత సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

# పత్తి చేనులో పాలాభిషేకం చేసిన

### గూగులోత్ రాములు నాయక్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, వైఎస్ఆర్ సీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో అయినందున బోడతండ, పాత తండ శనిగాపురం 10వ వార్డు మహబూబాబాద్ జిల్లా లో పండగ వాతావరణం నెలకొంది. రైతులందరూ కలిసి వాళ్ళ సంతోషానికి అవదులులేకుండా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కి పత్తి చేనులో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోత్ రాములు నాయక్ మాట్లాడుతూ రైతులకు చెప్పిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది అని చెప్పి అదే విధంగా ఎవరికైనా రైతులకు రుణమాఫీ కానీ వారు ఉంటే అధైర్య పడవద్దు వారికి కూడా త్వరలో వీధి విధానాలు రూపొందించి రుణమాఫీ చేయడం జరుగుతుంది. బోడతండకు చెందిన బోడ హరినాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మా అందరికీ ఏకకాలంలో రుణమాఫీ కావడం, అదేవిధంగా బ్యాంకులో కూడా తిరిగి రుణాలు ఇవ్వడం జరిగింది. దీని వలన చాలామంది రైతులకు ఉపయోగం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా నాయకులు బోడ పుల్ సింగ్, బోడ ఈర్య, ఇస్లావత్ బొజ్జ, బోడ మాన్సింగ్ ఇతరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ మాటలు విని రైతులు ఎలాంటి నిరసనలు చేయవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల్లోనే ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసింది. కాంగ్రెస్ ప్రవేశపెడితే సంక్షేమ పథకాలు చూసి టిఆర్ఎస్ వాళ్లకి కండ్ల మంటలు వస్తున్నాయి. రైతన్నలు ఎవరు కూడా వాళ్ళ మాటలు నమ్మవద్దు. రేవంతన్న ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుంది అని చెప్పారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి!!

## మండల కార్యదర్శి గుగులోతు రామచందర్

## అఖిలభారత రైతు కూలి సంఘం




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రకటించింది. అధికారంలోకి వచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయల మాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేడు అనేక కొర్రీలు పెడుతుందని అఖిలభారత రైతుల సంఘం,( ఏఐకేఎంఎస్ )టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్. అన్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా 28/8/24న మండల కేంద్రంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు రైతు భరోసా. రైతుకూలీ భరోసా. అన్ని రకాల వరి ధాన్యంకు బోనస్ నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు .షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని. నూతనంగా రైతులందరికీ పంట రుణాలు అందించాలని. రైతు భరోసా ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని .అన్ని రకాల ధాన్యాలకు 1500 బోనస్ చెల్లించాలని. రైతు కూలీలకు సంవత్సరానికి 1200 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు,డి.ప్రసాద్ ఏఐకేఎంఎస్ నాయకులు బిల్లు నాగేందర్ బానోతువెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రధాన కార్యదర్శిగా రాజు ముదిరాజ్



చిన్న గూడూరు(గౌతమ్ న్యూస్): చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన దాసరి రాజు ముదిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా,రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా రాజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్న సందర్భంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి నా శయశక్తుల చిన్న గూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.అంతేకాకుండా వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ నీ గెలిపించే విధంగా కష్టపడతానని అన్నారు. నా ఎన్నికలకు సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మండల పార్టీ నాయకులకు, ఉగ్గంపల్లి కాంగ్రెస్ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఖానాపురం మండలం ధర్మరావుపేట ఎంపిటీసీ బలుగూరి విజాకర్ రావు తండ్రి గోపయ్య మృతి చెందగా.. వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా అధికారిక ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు , మండల ఓబిసి సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్ యాదవ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోనె రవీందర్ ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షం రెడ్డి ,గ్రామ అధ్యక్షులు కొనకటి రాజు, కార్యదర్శి లింగాల మల్లికార్జున్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనుకటి సుధన్, బీసీ సెల్ అధ్యక్షులు అన్న అశోక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరంసోత్ బాలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అలువాల బాబు, యూత్ అధ్యక్షుడు అలవాల అనిల్, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ లెంకలపెల్లి రవి ,మండలపార్టీ బాధ్యులు, గ్రామపార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

# భగీరథ కు గట్టు కాలం.... రేగొండి కీ కష్టాకాలం



వికారాబాద్(గౌతమ్ న్యూస్): జిల్లా పెద్దేముల్ మండల :పరిధిలోని రేగొండి, నిలిగడ్డ తాండల్లో భగీరథకు గట్టు కాలం రావడంతో రేగొండి కీ కష్టకాలం తప్పడం లేదు. మండలంలోని దరిగడ్డ ప్రాంతం అయినా తట్టేపల్లి పరిసర 14 గ్రామపంచాయతీలు మరియు రేగొండి పరిసర ప్రతాలు మిషన్ భగీరథ నీటిని మాత్రమే త్రాగుతూ కాలం సాగిస్తున్నారు. అయితే వర్ష కాలంలో మిషన్ భగీరథ కు ముడి నీరు సరిపడక బీపీటీ లోకీ నీరు రావడంలేదు దాంతో గ్రామాలకు నీరు అందక చావు బ్రతులకు మధ్య ప్రజలు కొట్టుమిట్టడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి వెంటనే భగీరథ అధికారులతో చర్చలు జరిపి తెలంగాణ రాష్ట్ర ప్రజల త్రాగు నీటి కష్టాలు దూరం చేయాలని వేడుకుంటున్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం సాయుధపోరు నడిపిన యోధుడు సర్వాయి పాపన్నగౌడ్

## జయంతి వారోత్సవాల ముగింపు సభలలో వక్తల పిలుపు



నర్సంపేట(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాల ముగింపు సబల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి బైపాస్ రోడ్డు మీదుగా అంబేద్కర్ సెంటర్ నుండి ప్రధాన వీదుల మీదుగా జయలక్ష్మి సెంటర్ పాపన్న విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతీథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఓబీసీ సెల్ కోర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ



జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ లు పాల్గొని ర్యాలీ అనంతరం జయలక్ష్మి సెంటర్ లో భాహిరంగ సభను నిర్వహించడం జరిగింది. సభలో పై నాయకులు మాట్లాడుతూ :- 350 సంవత్సరాల క్రితమే నిరుపేద గౌడ కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలను ఐక్యం చేసి కుల మతాలకు అతీతంగా ప్రజలను సంఘటితం చేసి మొగులాయి పాలకులకు, దేశ్ముకులు,స్థానిక దొరలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నిర్వహించి గెరిల్లా పోరాటాల ద్వార మొగల్ పాలకుల మెడలు వంచిన మొనగాడు సర్వాయి పాపన్న బడుగులకు రాజ్యాధికారం రుచి చూపిన భారతదేశ మొట్టమొదటి దళిత బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అన్నారు ఈ రాష్ట్రంలో ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరిని ఐక్యం చేసి కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాధికారం వైపు ప్రయాణం కొనసాగించాలని అప్పుడే పాపన్నకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తక్కేళ్ళపల్లి రవీందర్ రావు,నర్సంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇంచార్జి దేగల శ్రీనివాస్ ముదిరాజ్, యాదవ సంఘం నాయకులు అబోతు రాజు యాదవ్, మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడిశాల సదానందం గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు కొండగొని రవీందర్ గౌడ్ శీలం




వీరన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు రామగోని సుధాకర్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కొండి రాము గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, వాళ్ళలా శ్రీహరి గౌడ్, మాదాటి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల గ్రామాల గౌడ కులస్తులు గీత కార్మికులు, వివిధ కులసంఘాల, బీసీ సంఘాల కు చెందిన 500 మంది పాల్గొన్నారు.

# బౌద్ధ విగ్రహాల్నే కాదు, బోధి వృక్షాన్ని కూడా కొట్టేశారు!

## సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త-మెల్బోర్న్ కేంద్ర సాహితీ అకాడెమీ అవార్డు గ్రహిత! డాక్టర్ దేవరాజు మహారాజు

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): బోధి-అంటే జ్ఞానం. బుద్ధుడికి ఏ చెట్టు కింద జ్ఞానోదయమైందో ఆ చెట్టును బోధి వృక్షం-అని అంటున్నాం. బీహార్‌లో గయా జిల్లాలోని బుద్ధగయలో మహాబోధి మందిర పరిసరాల్లో ఒక రావిచెట్టు ఉంది. దాని కింద సాధా రణ శకానికి ముందు 531లో గౌతముడికి జ్ఞానోదయమై బుద్ధుడయ్యాడు. ఈ చెట్టుకు ఆసక్తికరమైన కథ ఉంది. దాన్ని పెళ్లగించి, నాశనం చేయాలని ఎందరు ఎన్నిసార్లు ప్రయత్నించినా అది మళ్లీ మళ్లీ చిగురిస్తూనే వచ్చింది. బౌద్ధాన్ని నాశనం చేయాలని ఎందరు ప్రయత్నించినా, అది ఎలాగైతే విశ్వవ్యాప్తమవుతూ వచ్చిందో%ౌ%బుద్ధగయలోని బోధివృక్షం కూడా అలాగే పునరుజ్జీవనం పొందుతూ వచ్చింది.ఈ విషయం చాలా విచిత్రంగా కూడా తోస్తుంది, అయితే అది నిజం! ఈ బోధి వృక్షాన్ని నాశనం చేయాలన్న తొలి ప్రయత్నం సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దంలో జరిగింది. అశోక చక్రవర్తి బౌద్ధమతావలంబి అని అందరికీ తెలుసు. కానీ, అతని రాణులలో చివరిదైన త్రిశ్యరక్షిత దొంగచాటుగా ఆ వృక్షాన్ని నరికేయించింది. అప్పుడు అశోకుడు ఎక్కడో సుదూర ప్రాంతం పర్యటనలో ఉన్నాడు. హడావుడిగా కంగారులో చేసిన ఆ ప్రయత్నం వల్ల చెట్టు మొత్తానికి మొత్తంగా నాశనం కాలేదు. కొద్ది కాలానికే ఆ చెట్టు మొలకలు పైకి లేచి పెరగడం ప్రారంభిం చాయి. ఒక రకంగా అది రెండోతరం వృక్షం- అయ్యింది. సుమారు 800 ఏండ్లు బతికింది. గాంధార ప్రాంతానికి చెందిన త్రిశ్యరక్షితకు అసూయ ఎక్కువ. అశోకుడు బౌద్ధంపట్ల ఎక్కువ ధ్యాస పెట్టడం ఆమెకు ఇష్టం ఉండేది కాదు. ఓర్వలేనితనంతో కుట్రలు చేయడం ఆమె నైజం. అశోకుడి కుమారుడు గుడ్డివాడు కావడానికి ఈమే కారణం. కుట్రలన్నీ బయటపడి, మొహం చెల్లక, చివరకు ఆత్మహత్య చేసుకుని జీవితం ముగించుకుంది. ఒక రకంగా తన ఆకృత్యాలకు తనే శిక్ష వేసుకుంది. ఇక రెండోసారి ఆ వృక్ష్యాన్ని నాశనం చేయాలన్న దురాలోచన ఏడవ శతాబ్దం (జ.జు)లో బెంగాల్ రాజు శశాంకకు వచ్చింది. ఇతను బౌద్ధానికి బద్ధ విరోధి. ఆ చెట్టు ప్రాశస్త్యాన్ని భరించలేక పోయాడు. అందుకే అది మళ్లీ పెరగకుండా వ్రేళ్లతో సహా నాశనం చేయాలని ప్రయత్నించాడు. చెట్టు మొదటికే నరికేయించి, వ్రేళ్లను కూడా తగులబెట్టించాడు. అయినా ఈసారి మరో అద్భుతం జరిగింది. కొన్నేళ్ల తర్వాత కాలకుండా ఉండిపోయిన భూమి లోలోపలి పొరల్లోని వ్రేళ్లు మళ్లీ ప్రాణం పోసుకుని మొలకెత్తాయి, మొక్క పైకి లేచింది. దీన్నే మూడవ తరం వృక్షం అని అన్నారు. ఇది సుమారు 1250 ఏండ్లు బతికింది. సాధారణ శకం 1876లో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆ చెట్టు విరిగిపోయి, బాగా నాశనమై పోయింది. భారత దేశ ఆర్కియాలజీ విభాగపు డైరెక్టర్ జనరల్‌గా ఉన్న నాటి బ్రిటీషు అధికారి లార్డ్ అలెగ్జాండర్ కన్నింగ్హామ్ 1880లో శ్రీలంక అనురాధపురం నుంచి బోధి వృక్షపు శాఖను తెప్పించి మళ్లీ అక్కడే బుద్ధగయలో నాటించాడు. ఒక రకంగా ఇప్పుడున్నది నాలుగవ తరం వృక్షం అని చెప్పుకోవచ్చు-బ్రిటీష్ కాలంలో దేశంలోని బుద్ధ స్థావరాలన్నింటినీ తవ్వించి గత చరిత్రను వెలుగులోకి తెచ్చినవాడు కన్నింగ్హామ్. ఒకప్పుడు బుద్ధ గయాలోని బోధివృక్షం నుండి చిన్న మొలకను తీసుకుపోయి, అక్కడ శ్రీలంకలోని అనురాధ పురంలో నాటించింది అశోక చక్రవర్తి కూతురు- సంఘమిత్రే. ఏండ్లకేండ్లు గడిచిన తర్వాత-మళ్లీ శ్రీలంక- అనురాధపురం నుండే కన్నింగ్హామ్, అదే బోధి వృక్షాన్నుండి మొలక తెప్పించి మళ్లీ ఇక్కడ బుద్ధగయలో నాటించడం విశేషం! ఆ విధంగా ఆ బోధి వృక్షం తనను తాను సంరక్షించుకున్నట్ట య్యింది. సాధారణ శకానికి ముందే శ్రీలంక ఒక బౌద్ధ దేశంగా ప్రసిద్ధి పొందింది. ఇప్పటికీ ప్రపంచస్థాయి బౌద్ధ క్షేత్రాలలో ఇది ముఖ్యమైంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు విదీశాకు మధ్య గల సలామత్‌పూర్ కొండమీద 2012 జ.జులో అప్పటి శ్రీలంక అధ్యక్షుడు మహేంద్ర రాజపక్సే తన వెంటతెచ్చిన బోధి మొక్కను స్వయంగా నాటాడు. ఇప్పుడు అది ఒక వివిఐపి వృక్షం.రాష్ట్ర వ్యవసాయ శాఖ నుండి ఒక వృక్ష శాస్త్రవేత్త వచ్చి చెట్టు ఆరోగ్యం పరీక్షించి వెళతాడు. వృక్ష రక్షణ కోసం ఎల్లప్పుడూ అక్కడ పోలీసు నిఘా ఉంటుంది. ఇది యునెస్కో గుర్తించిన సాంచీ బుద్ధిస్ట్ కాంప్లెక్స్‌కు ఐదు కి.మీ. దూరంలో ఉంటుంది. బౌద్ధ దేశం గనక, శీలానికి ప్రాధాన్యత ఇచ్చే దేశం గనక-మొదట శ్రీలంక పేరు శీలాన-శిలోన్



అని ఉండేది. అదే వాడుకలో సిలోన్ అయ్యింది! బౌద్ధానికి 'పంచశీల' రూపొందింది.

**1. ప్రాణుల్ని హత్య చేయకుండా ఉండే శీలాన్ని (గుణాన్ని) నేను స్వీకరిస్తున్నాను.**

**2. దొంగతనం చేయకుండా ఉండే శీలాన్ని స్వీకరిస్తున్నాను.**

**3. వ్యభిచారం చేయకుండా ఉండే శీలాన్ని నేను స్వీకరిస్తున్నాను.**

**4. అసత్యమాడకుండా ఉండే శీలాన్ని నేను స్వీకరిస్తున్నాను.**

**5. మత్తు కలిగించే మదిర, ఇతర మాదక ద్రవ్యాలు సేవించ కుండా ఉండగలిగే శీలాన్ని స్వీకరిస్తున్నాను - అని బౌద్ధం స్వీకరిం చేవారు. ప్రతినబూనుతారు.**

బుద్ధం శరణం గచ్ఛామి- నేను బుద్ధుడి శరణులోకి వెళుతున్నాను. ధ్దమ్మం శరణం గచ్ఛామి- నేను ధర్మం శరణులోకి వెళుతున్నాను. సంఘం శరణం గచ్ఛా మి-నేను సంఘం శరణులోకి వెళుతున్నాను-అంటూ తధాగత భగవాన్ అర్హంత్ సమ్యక్ సంబుద్ధకు నమస్కరించు కుంటారు. వైదిక మతస్థులు తమ ధర్మాన్ని తాము ప్రచారం చేసుకోవచ్చు. కానీ, అది అంత సులభమైన పనిగా అనిపించ లేదు. అప్పటికే ఆసియా దేశాలన్నింటా బౌద్ధం బలంగా నాటుకుపోయింది. దాన్ని నాశనం చేసి, ఆ స్థానాన్ని ఆక్రమించాలన్న కుట్రలో భాగంగానే బౌద్ధ విగ్రహాల్ని, బౌద్ధారామాల్ని పూర్తిగా స్వాధీనం చేసుకుని వాటి రూపు రేఖలు మార్చి, వారి ఇష్ట ప్రకారం కల్పిత దేవీ దేవతల దేవాలయాలుగా ప్రచారం చేశారు. వారి జీవనాధారం వారు చూసుకున్నారు. పాలి, ప్రాకృత భాషల్ని మరుగుపరిచి, సంస్కరిచబడ్డ తమ సంస్కృతానికి ప్రాధాన్యమిచ్చుకున్నారు. పైగా ఆ భాష తమ పురోహిత వర్గంలో మాత్రమే ఉండే విధంగా కట్టుదిట్టం చేసుకున్నారు. బౌద్ధంలోని పదాలు వేరు, వైదిక మతస్థులు మార్చుకున్న అర్థాలు వేరు. ఆ రెండూ ఒకటేనేమో అని చాలామంది పొరబడుతున్నారు. ఉదాహరణకు ధమ్మపదంలోని ధమ్మం వేరు. మూలకాల కలయికతో ఏర్పడే రసాయనిక ధర్మం వేరు. 'ధర్మం చెయ్యి బాబూ!' అని అర్థించడంలోని ధర్మం వేరు. ఆలోచించగల వారికే ఆ తేడా తెలుస్తుంది. బౌద్ధంలో జ్ఞానోదయం పొందిన దివ్యుల్నే-'దేవతలు' అంటారు. వైదికులు ఊహించుకున్న వారిని దేవతలు-అని అంటారు. అక్కడ జ్ఞానంతో పని లేదు. వారి దేవతలకు మహిమలుంటాయని భావిస్తారు. వైదిక మత విరోధి అయిన బుద్ధుణ్ణి, సాధారణ శకం ఏడవ శతాబ్దం తర్వాత మెల్లగా వైదికులు తమ దశావతారాల్లో కలుపుకున్నారు. సా.శ:. 8వ శతాబ్దంలో శంకరాచార్య తన 'దశావతార స్తోత్రం'లో బుద్ధుణ్ణి యజ్ఞ విరోధిగా వర్ణించారు. విష్ణు సహస్ర నామాల్లో 782-806 మధ్య 24 పేర్లు బుద్ధుడికి సంబం ధించినవే. వీటిలో బుద్ధుణ్ణి అహింసావాదిగా యజ్ఞాల్ని నిరసించిన వాడిగానే చెప్పారు. శ్రీనాధుడి శృంగార నైషధంలో, ముద్దు పళని - రాధికా స్వాంత నంలోబీ జయదేవుడి అష్టపదుల్లో బుద్ధుడు జీవకారుణ్య మూర్తిగా - యజ్ఞ విరోధిగానే వర్ణించబడ్డాడు. ఇక బ్రాహ్మణుడికి వైదికులు ఇచ్చుకున్న అర్థం వేరు. బౌద్ధం చెప్పిన అర్థం వేరు. జన్మ వల్లనో, గోత్రం వల్లనో, లేక వివిధ రకాల జడలు, పిలకలు ధరించినందువల్లనో ఎవరూ బ్రాహ్మణులు కాదు. సత్యం పలికేవారు, ధర్మాన్ని ఆచరించేవారు, మనో వాక్కాయ కర్మలందు శుచీ, శభ్రత గలవారు మాత్రమే బ్రాహ్మణులు - అని ధమ్మపథంలోని ఒక గాథ చెపు తుంది. బౌద్ధం ప్రకారం శీల సంపదగలవాడే బ్రాహ్మణుడు, బ్రాహ్మణ 'కులం'లో పుట్టినవారు కాదు. మనుశాస్త్రం లోని-కుల వ్యత్యాసాల్ని-పురుషాధిపత్యాన్ని, శూద్ర కులాల బానిసత్వాన్ని, అస్పృశ్యతను బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించారు. వజ్రయాన కాలంలో రాజులు బుద్ధుణ్ణి బౌద్ధ భిక్షువుగా కాకుండా, ఆయన యువరాజుగా ఉన్నప్పటి శిల్పాలను చెక్కించారు. ఆయనకు 'అవలోకేతేశ్వర' అని నామకరణం చేశారు. ఆ అవలోకేతేశ్వర విగ్రహాలే చాలా హిందూ దేవీదేవతలుగా మార్పుచెందాయి. బుద్ధుని నైతిక ధర్మాన్ని నాశనం చేయడం కోసం బ్రాహ్మణార్యులు ఉద్దేశ పూర్వకంగా శివుడు, కృష్ణుడు వంటి పాత్రలు సృష్టించి, విటితో అసభ్యకరమైన కథలల్లి బుద్ధుణ్ణి అవమాన పరిచారు విషయం లోతుగా అర్థం చేసుకోవాలంటే, ఎవరికైనా సరే సహనం, సంయమనం అవసరమౌతాయి. ల-రలతో తమిళంలో అసలు మాటలు లేవు. లంక-రావణ వంటి పదాలు ద్రావిడ సంస్కృతిలో లేవు. అవి ఉత్తర భారతదేశం నుండి వచ్చినవి. పుష్యమిత్రుని దృష్టిలో ఉంచుకుని రాముడి పాత్రను సృష్టించారు. అశోకుడి రాజ భవనాన్ని దృష్టిలో ఉంచుకుని రావణుడి భవనానికి రూపకల్పన చేశారు. మౌర్యుల రాజమందిరం అగ్నికి ఆహుతి కావడం, అందుకు సంబంధించి ఆధారాలు దొరకడం వల్ల ఆంజనేయుడి లంకా దహనాన్ని సృష్టించారు. ఇక ఆంజనేయుడు తన తోకతో లంకను తగులబెట్టాడని చెపుతున్నవన్నీ 'బౌద్ధ చైత్యాలు'! మరి ఆంజనేయుడనే కల్పిత పాత్ర బౌద్ధ చైత్యాన్ని తగుల బెట్టడం రామాయణంలో ఎందుకుందీ?- అన్న ప్రశ్నవేసి తీగలాగితే డొంకంతా కదులుతుంది. ఏది ముందూ? ఏది తర్వాత కాలానిదో అక్కడే దొరికిపోతోంది. ఇక తమ మనోభావాలకు దెబ్బలు తగిలించుకుని బొబ్బలు పెట్టేవారిని చూసి మనం జాలిపడాలి. "భగవద్గీతను సాధారణ శకం 150-350 జ.జు మధ్యకాలంలో రచించి ఉంటారు!

దీన్ని భారతంలో జొప్పించి కృష్ణునితో చెప్పించారు"-అని ప్రసిద్ధ చరిత్రకారుడు, పరిశోధకుడు డి.డి.కోశాంబి నిర్ధారించారు. ఈ దేశం బౌద్ధ దేశంగా ఉన్నందు వల్ల, అహింసా సిద్ధాంతం పాటించడం వల్ల, యుద్ధాలకు వెనకాడి, ఈ దేశ ప్రజలు దేశాన్ని విదేశీ పాలకులకు అప్పగించారని వైదికులు ఒక పుకారు పుట్టించారు. అసలు కారణం అది కాదు ఈదేశంలో మనువాదులు ప్రవేశపెట్టిన వర్ణవ్యవస్థ వల్ల యుద్ధం చేసే అర్హత అందరికీ ఉండేది కాదు.కేవలం క్షత్రి యులకు మాత్రమే ఉండేది. ఒక్కోసారి తగినంత మంది క్షత్రియులు లేక, సైన్యం బలహీనపడేది. అదీగాక, స్వీయ రక్షణ కోసం చేసే యుద్ధాన్ని బుద్ధుడు కాదనలేక, అందువల్ల ఈ విషయంలో తప్పు బుద్ధుడిది బౌద్ధానిదీ కాదు. అంద రికీ సమానమైన అవకాశాలివ్వని వర్ణవ్యవస్థదే- తప్పు-పరిస్థితులు మారి, తర్వాత కాలంలో సైన్యంలో చేరే అవకాశం అందరికీ రావడంతో భారత సైన్యాలు బలపడ్డాయి. ఈ విషయాన్ని అంబేద్కర్ కూడా తన రచనల్లో చర్చించారు.

## ఇదే ఫైనల్ కాదు.. హిజ్బుల్లాకి ఇజ్రాయిల్ పీఎం వార్నింగ్..



ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ రోజు ఉదయం ఇజ్రాయిల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటెంట్లపై వైమానిక దాడితో విరుచుకుపడింది. మరోవైపు హిజ్బుల్లా కూడా ఇజ్రాయిల్ ఉత్తర భాగంపై రాకెట్లు , డ్రోన్లతో దాడులు చేసింది. అయితే, హిజ్బుల్లా దాడుల్ని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ తెలిపింది. ఇదిలా ఉంటే ఆదివారం జరిగిన దాడి చివరిది కాదని ఇజ్రాయిల్ పీఎం బెంజమిన్ నెతన్యాహూ లెబనాన్, హిజ్బుల్లాను హెచ్చరించారు. లెబనాన్‌లో జరిగిన దాడులు "చివరి మాట కాదు" అని నెతన్యాహూ హెచ్చరించింది. మేము హిబ్బుల్లాని దెబ్బకొట్టామని ఆయన చెప్పారు. ఉత్తరాన ఉన్న తమ నివాసితులను సురక్షితంగా రక్షించేందుకు, ఇదే చివరి దాడులు కావని మేము వీటిని పునరావృతం చేస్తామని నెతన్యాహూ తన కేబినెట్ సమావేశంలో అన్నారు. ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ వేలాది షార్ట్ రేంజ్ రాకెట్లను ధ్వంసం చేసిందని, ఇవన్నీ గెలీలీలోని ఇజ్రాయిల్ పౌరులకు, బలగాలకు హాని కలిగించేందుకు ఉద్దేశించివే అని చెప్పారు. అంతకుముందు "ఇజ్రాయిల్‌కి ఎవరు హాని కలిగించాలని చూస్తారో, వారిని మేము హాని కలిగిస్తాం" అని నెతన్యాహూ హెచ్చరించారు. ఇజ్రాయిల్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపై దాడులు చేసేందుకు హిజ్బుల్లా సిద్ధం చేసుకున్న అన్ని డ్రోన్లను ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ అడ్డగించినట్లు నెతన్యాహూ చెప్పారు. అయితే, మీడియా రిపోర్టుల ప్రకారం, టెల్ అవీవ్‌లోని ఇజ్రాయిల్ గూఢచార సంస్థ మొస్సాద్ టార్గెట్‌గా దాడులు జరపాలని హిజ్బుల్లా భావించినట్లు చెప్పింది.

# పెరుగుతున్న సైబర్ నేరాలు

### నకిలీ వీదేశీయాప్‌లతో మోసాలు

### డబ్బులు పెట్టాలని ఆకర్షణీయమైన ప్రకటనలు

### లక్షలు పెట్టి మోసపోతున్న బాధితులు

### కాగజ్‌నగర్, : ఒక్క రోజులోనే డబ్బులు రెండింతలు...



మూడింతలంటూ ఆన్‌లైన్ ప్రకటనలు చేస్తూ సైబర్‌నేరగాళ్లు వీదేశీ(వీసీఐ)యాప్‌లతో సామాన్యులను మోసగిస్తు న్నారు. యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోవాలని స్మార్ట్‌ఫోన్‌కు లింకులు పంపిస్తు న్నారు. ఈ యాప్‌ల్లో ప్రధానంగా వీసీఐ, రోబోటిక్స్, ఏఐ, డేటా ప్రోడక్ట్ పేరిట ప్రకటనలు ఇస్తున్నారు. వీటిని క్లిక్‌చేయగానే యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. ఆ తర్వాత మీరు పెట్టుబడులు పెట్టే డబ్బుల వివరాల తాలుకూ విషయాలను ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ యాప్‌లో రూ.500 పెట్టుబడితే సాయంత్రం వరకు రూ.1000 వచ్చే అవకాశాలున్నాయని, నచ్చకపోతే మీ డబ్బులను వెంటనే విత్‌డ్రా చేసుకోవచ్చని సూచిస్తున్నారు. డబ్బులు సంపా దించినట్లుగా ఫేక్ వీడియోలను చూపుతన్నారు. వాటిని చూసిన అమాయక ప్రజలు ఆశపడి వేల రూపాయలు పెట్టుబడులు పెడుతున్నారు. ఒకరితో అలా చేయించ డమే కాకుండా గొలుసు కట్టులాగా మీరు మరో25 మందికి పంపించి డబ్బులు పెట్టుబడులు చేయిస్తే రూ.100నుంచి రూ.500ల వరకు అదనంగా డబ్బులు సంపాదించుకునే అవకాశం ఉందని ఊరిస్తున్నారు. వీటిని నమ్మి అమాయక ప్రజలు పెట్టుబడులు పెడుతున్నారు. సాయంత్రం వరకు డబ్బులు రెట్టింపు అయినట్లుగా ఫోన్ యాప్‌లో కనిపిస్తున్నాయి. అయితే విత్‌డ్రా చేసుకునే మార్గం కనిపించక ఇబ్బంది పడుతున్నారు. యాప్ నిర్వాహ కులను సంప్రదిస్తే ఫోన్ కలవదు. కొద్ది సేపటికే యాప్‌లో ఉన్న డబ్బులు కనిపించవు. దీంతో డబ్బులు పెట్టిన అమాయక ప్రజలు తాము మోసపోయినట్టుగా తెలుసు కుంటున్నారు. ఈ విధంగా సిర్పూరు నియోజకవర్గంలో సిర్పూరు(టి), కౌటాల, బెజ్జూరు, పెంచికల్‌పేట, దహెగాం మండలాల నుంచి చిరువ్యాపారులు, గ్రామీణప్రాంత యువకులు, ఉద్యో గులు ఇలా దాదాపు 1200మందికి పైగా పెట్టుబడులు పెట్టి మోసపోయినట్లు సమాచారం. బయటకు చెప్పుకుందామంటే పరువు పోతుందని లోలోనే మదనపడు తున్నారు. పోలీసులు, అధికారులు తరచూ సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నా కొందరి తీరు మారడం లేదు.

## తెలంగాణాలో చంద్రబాబు అదిరిపోయే ప్లాన్..

## ముఖ్యనేతలతో భేటీలో సంచలన నిర్ణయం!



తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. నేడు హైదరాబాద్లోని ఎన్టీఆర్ భవన్ వేదికగా పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించిన చంద్రబాబు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయాలని నిర్ణయించిన ఆయన తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అవసరాన్ని పార్టీ నేతలతో చర్చించారు.

తెలంగాణా టీడీపీ కమిటీలు రద్దు చేసిన చంద్రబాబు

ఇక ఇదే సమయంలో చంద్రబాబు తెలంగాణ రాష్ట్రంలోని పార్టీ జిల్లా, మండల కమిటీలు అన్నింటినీ రద్దు చేశారు. తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా త్వరలోనే ఒక కీలకమైన వ్యక్తికి బాధ్యతలు అప్పగిస్తున్నట్టు, అలాగే నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఇంకా టిడిపి అభిమానులు ఉన్నారని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా పార్టీ పైన అభిమానంతో పని చేసేవారు ఉన్నారని నేతలతో మాట్లాడారు చంద్రబాబు.

పార్టీ శ్రేణులకు సభ్యత్వాలపై చంద్రబాబు దిశానిర్దేశం

ముందు అందరూ సభ్యత్వాలపై ఫోకస్ చేయాలని ముఖ్య నేతలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని చంద్రబాబు పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎవరైతే పార్టీలో ఎక్కువ సభ్యత్వాలు చేస్తారో వారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయడం కోసం ఇకపై ప్రతి నెలలో రెండు రోజులు రాష్ట్రానికి వస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

రెండు రాష్ట్రాలు రెండు కళ్ళలాంటివి

పార్టీలో పనితీరు బాగున్న వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. తనకు రెండు రాష్ట్రాలు రెండు కళ్ళలాంటివని, రెండు ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నది తెలుగుదేశం పార్టీ అభిమతమని చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ నుంచి నేతలు వెళ్లిపోయారు కానీ గ్రామాలలో ఇంకా తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉందని చంద్రబాబు చెప్పారు. క్యాడర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కొత్త కమిటీలు ఏర్పాటు చెయ్యనున్న చంద్రబాబు

ఇక తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ముందుకు నడిపించే కొత్త అధ్యక్షుడు ఎంపిక పైన కూడా ఈ సమావేశంలో పార్టీ నేతలతో చర్చించనున్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి గతంలోనే కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు పాత కమిటీలు మొత్తాన్ని రద్దుచేసి కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

ఏపీలో టీడీపీ క్యాడర్ లా తెలంగాణాలోనూ పని చెయ్యండి .. చంద్రబాబు పిలుపు

ఏపీ తెలంగాణలో ఒకేసారి కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన తెలుగుదేశం శ్రేణులను గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని ప్రజలు కచ్చితంగా ఆదరిస్తారని చంద్రబాబు వెల్లడించారు

# కులగణన చేస్తే బహుజనులకు మేలు

- ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి
- సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేర్చాలి
- మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా కమిటీ, మోకుదెబ్బ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నర్సంపేట/వరంగల్(గౌతమ్ న్యూస్): జనాభా ప్రాతిపదికన అధిక శాతం ఉన్న బహుజనలు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ పిలుపునిచ్చారు.తొలి బహుజన యోధుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్



లో ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ,నర్సంపేట పట్టణ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా మున్సిపాలిటీ పరిధి సర్వాపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఆర్డిఓ కార్యాలయం,ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా బస్టాండ్,అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి పాకాల సెంటర్ వరకు గౌడ కులస్తులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల అధ్యక్షతన వేడుకలు జరగగా ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ జనాభాలో తక్కువ శాతం ఉన్న ఆదిపత్యవర్ణాలు రాజ్యాధికారం ఏలుతున్నారని అన్నారు. కులగణన జరగకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని దీంతో రాజ్యాధికారంలో బహుజనులు అధికారం కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తున్నదని, గౌడ కులస్తులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడు దశలవారీగా నెరవేరుస్తున్నారని అందుకు ఉదాహరణ త్వరలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ పదవి గౌడ బిడ్డకు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు రావడం నిదర్శనమన్నారు. బీసీలు ఏకమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే దిశగా ఎదగాలని ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యతతోనే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గౌడ కులస్తుల కోసం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు.తాడిచెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవచాల పేరుతో సేఫ్టీ మోకులను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో గౌడ కులస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని అలాగే కాంగ్రెస్ పీసీసీ చీఫ్ పదవి గౌడ బిడ్డలకు రాబోతున్నదని రవీందర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్,వరంగల్ కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్,కొండగొని రవి గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నాయకులు శీలం వీరన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, జిల్లా సలహాదారుడు రామగోని సుధాకర్



గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకట్ గౌడ్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,నల్లబెల్లి మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్,గండి లింగయ్య గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్,మాదాటి శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి పురుషోత్తం గౌడ్ గంధసిరి సాంబరాజు గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్,మేడి సమ్మయ్యగౌడ్ ,పూజారికుమార్ గౌడ్ ,సత్యంగౌడ్ ,ముంజాల సంజీవగౌడ్ ,మాచర్ల కొమ్మాలుగౌడ్ ,గంగాపురపు రమేష్ గౌడ్ ,బుడిగెమనోహర్ గౌడ్ , కొయ్యడి మల్లేశంగౌడ్ ,మక్కా వెంకన్నగౌడ్ ,బొమ్మగాని నవీన్ గౌడ్ ,పరమేశ్వర్ గౌడ్ ,మహేశ్ గౌడ్ ,బీసీ ప్రజా సంఘాల నాయకులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్,అబోతు రాజు యాదవ్ , నియోజకవర్గంలోని వివిధ గ్రామాల గౌడ సంఘాల పెద్దలు,గౌడ సోదరులు పాల్గొన్నారు.

# భగవద్గీత స్ఫూర్తి.. శ్రీకృష్ణుడే మార్గదర్శి

### ధర్మ రక్షణ లాంటిదే చెరువుల పరిరక్షణ

### జనహితం, భవిష్యత్ తరాల మేలు కోసం ఆక్రమణలపై యుద్ధం తప్పదు

### హైడ్రా విషయంలో ఒత్తిళ్లను పట్టించుకోం.. ఎంతటివారినైనా వదలం


### ప్రభుత్వ అస్పత్రుల్లో భోజనానికీ హరే కృష్ణ సంస్థ సహకారం తీసుకుంటాం

### హరేకృష్ణ హెరిటేజ్ టవర్ శంకుస్థాపన మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ,(గౌతమ్ న్యూస్): జనహితం కోసం, భవిష్యత్ తరాల మేలు కోసం హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణను బృహత్తర బాధ్యతలా చేపట్టామని, ఇందులో రాజకీయ ఒత్తిళ్లకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. లేక్ సిటీగా వర్ధిల్లిన హైదరాబాద్ నగరానికి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోకుంటే అనర్థాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకం కావొద్దంటే వర్తమానంలో కఠిన చర్యలు తప్పవన్నారు. భగవద్గీత స్ఫూర్తిగా శ్రీకృష్ణుడే మార్గదర్శిగా చెరువుల పరిరక్షణను ధర్మ రక్షణగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు."శతాబ్దాల కిందటే హైదరాబాద్ ను చెరువుల నగరం(లేక్ సిటీ)గా నాటి పాలకులు అభివృద్ధి చేశారు. కోట్లాది మందికి దాహార్తిని తీర్చిన చెరువుల పరిధిలో ఇవాళ కొందరు వ్యక్తులు విలాసాల కోసం ఫామ్ హౌస్ లు కట్టి వ్యర్థజలాలను వదులుతున్నారు. వీటిని విస్మరిస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి కూడా వ్యర్థమే అవుతుంది. అందుకే చెరువుల పరిరక్షణకు పూనుకున్నాం. కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో చెరువుల ఆక్రమణలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. ఇది రాజకీయ కక్షల కోసం కానేకాదు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ముందుకు పోతున్నాం. హైడ్రా విషయంలో ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా పట్టించుకోం. చెరువుల ఆక్రమణదారులు ఎంతటివారైనా భరతం పడతాం. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కోకాపేటలో 430 అడుగుల ఎత్తుతో వైభవోపేతంగా నిర్మితం కానున్న హరే కృష్ణ హెరిటేజ్ టవర్ భవనానికి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతశేష స్థాపన పూజలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పలువురు ప్రజాప్రతినిధులు, హరే కృష్ణ ఉద్యమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. కాంక్రీట్ జంగల్ గా మారిన కోకాపేట ప్రాంతంలో హరే కృష్ణ హెరిటేజ్ భవనం ద్వారా యావత్ ప్రపంచానికి ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ఇలాంటి మహోత్తమ కార్యక్రమంలో పాల్గొనడం జన్మ సుకృతమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ తదితర ప్రభుత్వ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

## మీ ఇంట్లో చిన్న కృష్ణులున్నారా?.. గోకులాష్టమి విశిష్టత ఇదే.. జన్మాష్టమిని ఇలా జరుపుకోండి



సనాతన ధర్మంలో కృష్ణ జన్మాష్టమికి చాలా ప్రాముఖ్యత ఉంది. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినాన్ని కృష్ణ జన్మాష్టమి అంటారు. మత విశ్వాసాల ప్రకారం శ్రీ కృష్ణుడు శ్రావణ మాసంలోని కృష్ణ పక్షంలోని అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో జన్మించాడు. శ్రీ మహా విష్ణువు ఎనిమిదో అవతారంగా శ్రీకృష్ణుడు జన్మించాడని భక్తుల విశ్వాసం. సృష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మ దినాన్ని "కృష్ణాష్టమి"గా వేడుక చేసుకుంటాం. అంతే కాకుండా కృష్ణాష్టమిని "గోకులాష్టమి", "అష్టమి రోహిణి", "శ్రీకృష్ణ జన్మాష్టమి", "శ్రీకృష్ణ జయంతి", "శ్రీ జయంతి", "సాతం ఆతం", "జన్మాష్టమి" ఇలా రకరకాలుగా వ్యవహరిస్తారు. వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 26వ తేదీ సోమవారం నాడు వచ్చింది. ఈ సందర్భంగా కృష్ణుడి గురించి.. కృష్ణాష్టమి విశిష్టత గురించి ఇప్పుడు తెలుసుకుందాం%ో

### వెన్నదొంగ జన్మ రహస్యం..

భాగవతం ప్రకారం.. పరమ రాక్షసుడైన కంసుడి చెల్లెలు దేవకి. తనకి ఆమె అంటే ఎంతో ప్రేమ. తనకు వసుదేవుడితో వివాహం జరిపించి అత్తారింటికి పంపే సమయంలో ఆకాశవాణి తన చెల్లెలి కడుపులో ఎనిమిదో సంతానంగా పుట్టే కుమారుడు కంసుడిని అంతమొందిస్తాడని చెబుతుంది. దీంతో ఆగ్రహానికి గురైన కంసుడు తన చెల్లెలు దేవకి, బావ వసుదేవులను కర్మాగారంలో బంధిస్తాడు. వారికి పుట్టిన బిడ్డలను పురిట్లోనే చంపేస్తుంటాడు. లా ఏడుగురు చిన్నారులను కోల్పోయిన దేవకీ ఎనిమిదోసారి గర్భం దాలుస్తుంది. ఆ బిడ్డ తన అంతు చూస్తాడని కంసుడికి ముందుగానే తెలుసు కాబట్టి కారాగారం వద్ద భద్రతను మరింత పటిష్టం చేస్తాడు. అయితే నెలలు నిండిన దేవకి శ్రావణ మాసంలో బహుళ అష్టమి నాడు రోహిణి నక్షత్రం వేళ అర్ధరాత్రి వేళ శ్రీ కృష్ణుడు జన్మించాడు. తనని ఎలాగైనా రక్షించాలనుకుంటారు దేవకీ వసుదేవులు. %=జూాణ మీా=జు%: మీకు తెలియని 10 ఆశ్చర్యకరమైన వాస్తవాలు..

### విష్ణుమూర్తి ప్రత్యక్షం..

అదే సమయంలో ఆ చిన్నారి శ్రీ విష్ణుమూర్తిగా ప్రత్యక్షమై ఏం చేయాలో వివరిస్తాడు. వెంటనే వసుదేవుని సంకెళ్లు తెగిపోతాయి. కారాగారం తలుపులు తెరచుకుంటాయి. సైనికులు సొమ్మసిల్లి పడిపోతారు. ఆ బాల కృష్ణుడిని వసుదేవుడు బుట్టలో నిద్రపుచ్చి రేపల్లెకు బయలుదేరుతాడు. అప్పుడు దారిలో కుండపోతగా వర్షం కురుస్తుంది. కన్నయ్యపై వర్షపు చినుకులు పడకుండా ఆదిశేషుడు పడగలా మారి గొడుగు పడతాడు. ఆ తర్వాత వసుదేవుడు యమునా నది దాటుకుంటూ వెళ్లి రేపల్లె చేరుకుంటాడు. అక్కడ యాదవ రాజైన నందుని భార్య యశోద ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది గమనించిన వసుదేవుడు కన్నయ్యను యశోద పక్కన పడుకోబెట్టి.. ఆడపిల్లను తన చేతుల్లోకి తీసుకుని అక్కడి నుంచి తిరిగి కారాగారానికి తీసుకెళ్తాడు. అప్పుడు తన సంకెళ్లు వాటికవే పడతాయి. భటులు మేల్కొంటారు. పసిబిడ్డ ఏడుపులు విని కంసుని సమాచారం చేరవేస్తారు.

### శ్రీకృష్ణ జన్మాష్టమి..

ఆకాశవాణి చెప్పిన ప్రకారం మగ బిడ్డ పుట్టాలి. ఆడపిల్ల పుట్టిందని.. తన వల్ల కంసుడికి ఎలాంటి ప్రమాదం ఉండదని దేవకి ఎంత బతిమాలినా కంసుడు పట్టించుకోకుండా చంపడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడే ఆ పాప యోగ మాయగా మారి.. కంసుడికి దొరక్కుండా పైకి ఎగసి "నిన్ను చంపేవాడు పుట్టాడు.. రేపల్లెలో పెరుగుతున్నాడు" అని చెప్పి మాయమవుతుంది. మరోవైపు రేపల్లెలో నందుడి ఇంట మగ బిడ్డ జన్మించడంతో రేపల్లెలో పెద్ద ఉత్సవం జరిపిస్తారు. అదే గోకులాష్టమిగా ప్రసిద్ధికెక్కింది.

### శ్రీకృష్ణ జన్మాష్టమిని ఎలా జరుపుకోవాలంటే%

శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున కృష్ణుడు ఇంట్లోకి రావాలని ఆశిస్తూ వాకిట్లో బియ్యప్పిండి లేదా ముగ్గుతో బాల గోపాలుడి పాదాలను తీర్చిదిద్దడంతో పండుగ వాతావరణం మొదలవుతుంది. ద్వారాలకు మావిడాకులు, వివిధ పూవులతో తోరణాలు కట్టి, కృష్ణుని విగ్రహాన్ని తడి వస్త్రంతో శుభ్రపరచి, చందనం, కుంకుమలతో తిలకం దిద్దాలి. కృష్ణుని విగ్రహాన్ని, పూజా మందిరాన్ని పూవులతో అలంకరించాలి. అక్షింతలు, ధూపదీపాలతో పూజించాలి. పాయసం, వడపప్పు, చక్రపొంగలి లాంటి ప్రసాదాలతో బాటు శొంఠి, బెల్లంతో చేసిన పానకం, వెన్న, మీగడ, పాలు నైవేద్యంగా పెట్టాలి. ముఖ్యంగా అటుకులను తప్పనిసరిగా సమర్పించాలి. కృష్ణుడికి కుచేలుడు ప్రేమగా అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తీసుకుని, కుచేలునికి సర్వం ప్రసాదించాడు గనుక, ఈ పర్వదినాన బెల్లం కలిపిన అటుకులను పూజలో తప్పకుండా ఉంచాలి. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని, అష్టమి నాడు ఉపవాసం ఉండి, నవమి ఘడియల్లో పారణతో ముగించాలి. ఈ వేడుక రోజున ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవాలి.మమాఖిల పాప ప్రశమనపూర్వక సర్వాభీష్ట సిద్ధయే.. 'శ్రీజన్మాష్ట మీవ్రతమహంకరిష్యే అనేమంత్రాన్నిస్మరిస్తూ పూజ చేసుకోవాలి.

## తిరుమలలో భక్తుల కోసం కొత్తగా.. !!



**అమరావతి,:** తిరుమలలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. శనివారం నాడు 79,52 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 40,152 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.87 కోట్ల రూపాయల ఆదాయం టీటీడీకి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. బాట గంగమ్మ అమ్మవారి ఆలయం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 24 గంటల సమయం పట్టింది. క్యూ లైన్లు, కంపార్లమెంట్లల్లో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారం, మంచినీళ్లు, పాలు పంపిణీ చేశారు. అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగనున్నాయి. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. 4వ తేదీన సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణం చేస్తారు శ్రీవారి అర్చకులు. రాత్రి 9 గంటలకు శ్రీమలయప్ప స్వామివారిని పెద శేష వాహనంపై ఊరేగిస్తారు. 5న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ వైద్య విభాగం అధికారులు చర్యలు తీసుకున్నారు. తిరుమలలో వేర్వేరు ప్రాంతాల్లో ఎనిమిది ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నారాయణగిరి ఉద్యానవనాల్లో రెండు, రాంబగీచ అతిథి గృహాలు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, శిలా తోరణం, బాట గంగమ్మ ఆలయం, పాపానాశనం, 7వ మైలు వద్ద ఒక్కొక్కటి చొప్పున తాత్కాలిక ప్రథమ చికిత్స కేంద్రాలను నెలకొల్పబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం తిరుమల, తిరుపతిల్లో శాశ్వతంగా టీటీడీకి చెందిన ఆరు చొప్పున డిస్పెన్సరీలు, ప్రథమ చికిత్స కేంద్రాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకుని అదనంగా మరో ఎనిమిది హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, మందులు, అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన అంబులెన్స్‌లను సిద్ధం చేస్తోన్నారు.

## ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో బాధ పడుతున్నారు



**హైదరాబాద్, :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని, హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా నడుస్తోందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు... ఓ వైపు తెలంగాణలో ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో బాధ పడుతూ... పిట్లల్లాగా ప్రజలు చనిపోతుంటే.. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని విమర్శించారాయన... బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని రేవంత్ సర్కార్ ఇబ్బంది పెట్టాలని చూస్తోందని దుయ్యబట్టారు. అయితే నోటీసులు ఇచ్చిన తర్వాత తప్పుంటే కూలగొట్టాలని హరీశ్ సూచించారు. రాజకీయంగా పల్లాను ఎదుర్కొలేక.. ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో పల్లా భూములు లేవని, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు రిపోర్టు ఇచ్చాయన్నారు హరీశ్.. కలెక్టర్ కూడా ఎన్‌వోసీ జారీ చేశారని, హెచ్ఎండీఏ అనుమతితోనే కాలేజీ నిర్మిచారని ఆయన చెప్పారు. రికార్డులు పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే రాజకీయ ప్రేరిత విషయాల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని, విద్యాసంస్థలు, ఆస్పత్రులపై రాజకీయ కక్షలు ఎందుకు అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## కేంద్రం తగ్గింది.. "యూపీఎస్ లో 'యూ' అంటే మోడీ ప్రభుత్వం యూ-టర్న్"




**న్యూఢిల్లీ,:** ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ప్రకటన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. యూపీఎస్‌లో యూ అంటే మోడీ ప్రభుత్వం యూ టర్న్" అని ఖర్గే వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 'లోక్‌సభ ఎన్నికల తర్వాత విపక్షాలు మళ్లీ తెరపైకి రావడంతో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇటీవల తన ప్రధాన నిర్ణయాల నుంచి వెనక్కి తగ్గడం ప్రారంభించింది' అని ఖర్గే సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల చిరకాల పెండింగ్ డిమాండ్‌లను నెరవేర్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం హామీతో కూడిన పెన్షన్‌పై భరోసా కల్పించే ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)కు ఆమోదం తెలిపింది. యూపీఎస్‌పై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, "యూపీఎస్‌లో 'యూ' అంటే మోడీ ప్రభుత్వం యూ టర్న్ అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. జూన్ 4 తర్వాత ప్రధాని దురహంకారానికి జనం అడ్డుకట్ట వేశారన్నారు. తమ నిరసనల ద్వారా మోడీ ప్రభుత్వం దీర్ఘకాలిక మూలధన లాభాలు/సూచికకు సంబంధించి బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవడం, జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వక్ఫ్ బిల్లును పంపడం, డ్రాఫ్ట్ బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ఉపసంహరించుకోవడం, బ్యూరోక్రసీలో పార్శ్వ ప్రవేశాన్ని ముగించడం చేసిందని పేర్కొన్నారు. ఈ నిరంకుశ ప్రభుత్వం నుంచి 140 కోట్ల మంది భారతీయులను రక్షించడంతోపాటు జవాబుదారీతనాన్ని కొనసాగిస్తామని ఖర్గే అన్నారు. అంటే జూన్ నాలుగున సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఈ సారి బీజేపీకి అనుకున్న స్థాయిలో సీట్లు రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు ఇండియా కూటమికి మాత్రం సీట్లు పెరిగాయి. దీంతో పార్లమెంట్ లో బీజేపీ నిరంకుశ వైఖరికి ప్రజలు కళ్లెం వేశారనే కోణంలో కాంగ్రెస్ అధ్యక్షుడు సోషల్ మీడియా పోస్ట్ లో రాసుకొచ్చారు. జూన్ 4 తర్వాత ప్రధాని అధికార దురహంకారానికి జనం బలం పుంజుకుంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4న మాత్రమే వెలువడడం గమనార్హం. ఖర్గే మాట్లాడుతూ, 'దీర్ఘకాలిక మూలధన లాభాలు/సూచికి సంబంధించి బడ్జెట్‌లో రిటర్న్. వక్ఫ్ బిల్లును జెపిసికి పంపడం. ప్రసార బిల్లు ఉపసంహరణ. పార్శ్వ ప్రవేశాన్ని ఉపసంహరించుకోవడం దీనికి ఉదాహరణ.

## కఠినమైన శిక్షలు పడేలా చట్టాలు పటిష్టం చేస్తాం



ముంబయి : మహిళలపై నేరాలకు కఠినమైన శిక్షలు విధించేలా చట్టాలను మరింత పటిష్టపరుస్తామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఆదివారం ఉత్తర మహారాష్ట్రలోని జల్గావ్‌లో నిర్వహించిన లఖ్‌పతి దీదీ ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. మహిళల కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత ప్రభుత్వాలు చేసిన దానికంటే గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎక్కువ చేసిందని ప్రధాని మోడీ అన్నారు. 2014 వరకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.25,000 కోట్ల కన్నా తక్కువ రుణాలు ఇచ్చారని, అయితే గత పదేళ్లలో తమ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల సహాయం అందించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ 2,500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేశారు. ఈ నిధులతో 4.3 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 48 లక్షల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. లఖ్‌పతి దీదీ పథకం మహిళలకు ఆదాయాన్ని పెంపొందించడమే కాదు, భవిష్యత్ తరాలకు సాధికారత కల్పిస్తోందని అన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, దానిలో స్త్రీలది పెద్ద పాత్ర అని అన్నారు. రెండేళ్ల క్రితం పరిస్థితి ఈ విధంగా లేదని అన్నారు.

# సరైన ప్రతిఘటన




రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను తుంగలో తొక్కి, ప్రజల కష్టార్జితాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతూ..అణగారిన వర్గాలకు అన్యాయం చేసే..ఆరెస్సెస్-బీజేపీ పరివార్ అంబులపొదిలోని మరో దుర్మార్గమే లేటరల్ ఎంట్రీ విధానం. ఖాళీగా ఉన్న సివిల్ సర్వీస్ పోస్టులను భర్తీ చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించడం మాని లేటరల్ ఎంట్రీ పేరుతో ఆరెస్సెస్ పరివారంతో, కార్పొరేట్ అత్యాశాపరులతో నింపే ఎత్తుగడ ప్రమాదకరం. లేటరల్ ఎంట్రీ పేరుతో రిజర్వేషన్లకు అన్యాయం జరుగుతుండటంతో 'ఇండియా' వేదికలోని ప్రతిపక్ష పార్టీలతోపాటు అందులో లేని పార్టీలు..చివరికి అధికార ఎన్డీయే కూటమిలోని లోక్ జనశక్తి (ఎల్జెపి) తదితర పార్టీలు ఈ విధానం ఆమోదయోగ్యం కాదని అన్ని వైపుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో దిక్కుతోచక తోకముడి చింది. నియామకాల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలు లేవని, వాటిని సమీక్షించి, సంస్కరించాల్సిన అవసరము న్నందు వల్లే ప్రస్తుత ప్రకటనను రద్దు చేస్తున్నామని చెప్పడం ఆత్మవంచన తప్ప మరొకటి కాదు. దీనిపై మోడీ-2 ప్రభుత్వ హయాంలోనే విమర్శలు వచ్చినా లెక్కచేయలేదు. లోక్సభలో సొంత మెజార్టీ వుండడంతో విమర్శలను, అభ్యంతరాలను బేఖాతరు చేసింది. ఇప్పుడా పరిస్థితి లేదు. అదీగాక, త్వరలో జమ్ముకాశ్మీర్, హర్యానా, ఆ తరువాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున కాషాయదళం వెనకడుగు వేయక తప్పలేదు. పరిపాలనా వ్యవస్థలో వినాశకరమైన ఈ లేటరల్ ఎంట్రీ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. అంతవరకు ప్రతిపక్షాలు, ప్రజలు ఉద్యమాన్ని కొనసాగించాలి. యుపిఎస్సి పరీక్ష ద్వారా ఐఏఎస్లను నియమిస్తారు. అలాకాకుండా సంబంధిత విభాగాల్లో నైపుణ్యం, అనుభవం ఆధారంగా బయటి వ్యక్తులతో ఆ పోస్టులను భర్తీ చేయడాన్ని లేటరల్ ఎంట్రీ అనేది సర్కారు నిర్వచనం. 24 కేంద్ర మంత్రిత్వ శాఖలలోని జాయింట్ సెక్రటరీ, డైరెక్టర్, డిప్యూటీ సెక్రటరీ వంటి 45 పోస్టులను లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేసే ప్రక్రియ మూడు రోజుల క్రితం ప్రారంభించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో రెండో పరిపాలనా సంస్కరణల సంఘం (ఎఆర్సి), ఆరోవేతన సంఘం (2013) చేసిన సిఫార్సులకు అనుగుణంగా లేటరల్ ఎంట్రీ విధానం ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించినట్లు మోడీ హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్పడం సమస్యను పక్కదారిపట్టించే యత్నమే. సామాన్యులను రాబందుల్లా పీక్కుతినే నయా ఉదారవాద విధానాలను నాడు కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ సర్కారు భుజాన మోసినా నేడు ఎన్డీయే నెత్తిన పెట్టుకున్నా అది దారుణమే! మోడీ నేతృత్వంలోని సర్కారు..లేటరల్ నియామకాల విషయంలో ఆత్రం ఎందుకు ప్రదర్శించింది? స్వామి కార్యం,స్వకార్యంపూర్తవుతుందన్నట్టుగా..తనను అందల మెక్కిం చేందుకు వేల కోట్లు రూపాయలు ఖర్చుపెట్టే అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ల మనుషులను, సమాజాన్ని మత, కుల ప్రాతిపదికన నిలువునా చీల్చే కరడుగట్టిన సంఘపరివార్ వాదులను కేంద్ర ప్రభుత్వ కీలక విభాగాల్లోని ఉన్నతస్థాయి పోస్టుల్లో నియమించేందుకే ఈ తొందర. ఆది నుంచీ రిజర్వేషన్లపై మండిపాటే ఆరెస్సెస్, బీజేపీ విధానం కదా? నాడు మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకిస్తూ.. 'మండల్.. కమండల్' అంటూ దేశవ్యాప్తంగా వీరంగం వేసిన చరిత్రా వారిదే! రిజర్వేషన్లిచ్చే ప్రభుత్వరంగాన్నే చాపచుట్టి కార్పొరేట్లకు కట్టబెడుతున్న, దేశవ్యాప్త కులగణనకు మోకాలొడ్డుతున్న వర్తమానమూ వారిదే! ఇప్పటికే గవర్నర్లు సహా రాజ్యాంగంలోని పలు కీలక సంస్థల్లోకి కరడుగట్టిన ఆరెస్సెస్ వాదులను చొప్పించిన మోడీ ప్రభుత్వం.. సొంతంగా మెజారిటీ లేకపోయినా అవే పద్ధతులను కొనసాగించడం, మనుస్మృతి సామాజిక ఆదేశాన్ని అమలు చేయడమే. అన్ని రాజ్యాంగ వ్యవస్థల్లోకి పరివార్ మనుషులను చొప్పించేందుకు 2014లో అధికారానికి వచ్చినప్పటి నుండీ మోడీ సర్కారు తెగబడుతోంది. లేటరల్ ఎంట్రీ విషయంలో వచ్చిన ఐక్య ప్రతిఘటన ప్రభుత్వ మెడలు వంచింది. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ తిరోగమన విధానాలన్నింటినీ తిప్పికొట్టాలి.

# ఎన్పీఎస్ స్థానంలో యూపీఎస్

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ స్కీం- సర్వీసులో 25 ఏండ్లు పూర్తయితే పూర్తి పెన్షన్

### సైన్స్ అండ్ టెక్నాలజీలో విజ్ఞాన్ ధార పేరుతో కొత్త పథకం

### బయో ఈ-3 విధానానికి ఓకే : కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు




న్యూఢిల్లీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సామాజిక భద్రత కోసం కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్)ను నూతన పెన్షన్ పథకం (ఎన్పీఎస్) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశం జరిగింది. అనంతరం నేషనల్ మీడియా సెంటర్ (ఎన్ఎంసీ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. రూ.10,579 కోట్ల వ్యయంతో సుమారు 23 లక్షల మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే ఏకీకృత పెన్షన్ పథకానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. 25 ఏండ్ల సర్వీసు పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణకు ముందు 12 నెలల సగటు బేసిక్ జీతంలో 50 శాతం పెన్షన్గా ఈ పథకం హామీ ఇస్తుందని తెలిపారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని, కొత్త పథకంతో పదేండ్ల సర్వీస్ ఉన్న ఉద్యోగులకు రూ. 10 వేలు పెన్షన్, 25 ఏండ్ల సర్వీస్ ఉన్నవారికి పూర్తి పెన్షన్ అందించనున్నట్టు స్పష్టం చేశారు. ఎన్పీఎస్పై అనేక బీజేపీయేతర పాలిత రాష్ట్రాల్లో వెల్లువెత్తున్న నిరసనల మధ్య కేంద్ర ప్రభుత్వం ఈ యూపీఎస్ ప్రారంభించినట్టు తెలిపారు.

**బయో ఈ-3 విధానానికి ఆమోదం**

డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి సంబంధించిన 'బయో ఈ-3 (ఎకానమీ, ఎన్విరాన్మెంట్, ఎంప్లారుమెంట్ ఫర్ బయోటెక్నాలజీ) పాలసీ'ని పెంపొందించే ప్రతిపాదనకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ విధానం వల్ల త్వరలో బయో విప్లవం రానున్నట్టు, బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో అధిక ఉపాధి అవకాశాలున్నాయని ఆయన తెలిపారు.

**సైన్స్ అండ్ టెక్నాలజీలో విజ్ఞాన్ ధార పథకం**

సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో మూడు పథకాలను కొనసాగించేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ (డీఎస్టీ) 'విజ్ఞాన్ ధార' అనే ఏకీకృత కేంద్ర రంగ పథకంలో మూడు విభాగాలను కలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థాగత, మానవ సామర్థ్యాల నిర్మాణం, అలాగే పరిశోధన, అబివృద్ధి, ఇన్నోవేషన్, టెక్నాలజీ డెవలప్మెంట్, డిప్లారుమెంట్ ఉంటాయి. 2021-22 నుంచి 2025-26 వరకు 15వ ఆర్థిక సంఘం కాలంలో ఏకీకృత పథకం 'విజ్ఞాన్ ధార' అమలుకు రూ.10,579.84 కోట్లు వ్యయం చేయనున్నట్టు తెలిపారు.

# సురక్షితమైన ఆసుపత్రులు సామాజిక బాధ్యత




కోల్‌కత్తాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో డ్యూటీలో ఉన్న వైద్యురాలి హత్యోదంతంపై సుప్రీంకోర్టు తనకు తానే సుమోటోగా స్పందించడం, వైద్యుల రక్షణాంశంపై జాతీయ టాస్క్‌ఫోర్స్ నియమించడం ముదావహం. హీనమైన నేరంపై సత్వరం దర్యాప్తు జరిపి, దోషుల్ని బోనెక్కించడం, బాధిత కుటుంబానికి ఊరటనివ్వడం ఎంత ముఖ్యమో, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా నివారణా చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిపై దాడుల్ని నివారించేలా కఠినమైన చట్టాలు ఉండడంతోబాటు, ఆ చట్టాల ద్వారా వెంటనే న్యాయం జరుగుతుందని, తప్పు చేసిన వారికి శిక్షపడక తప్పదని వ్యవస్థ తన పనితీరు ద్వారా హెచ్చరించాలి. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో అరకొర శిక్షలతో కొనసాగుతున్న చట్టాల స్థానే, దేశ వ్యాప్తంగా అమలుపరిచే బలమైన చట్టాలు కావాలి. ఉమ్మడి ఆంధ్రపదేశ్‌లో ఈ తరహా చట్టం దశాబ్దం క్రితం తీసుకువచ్చినపుడు అది బలమైనదే. నేరానికి మూడేళ్ల జైలు శిక్షతో. అయితే తర్వాత వచ్చిన మార్పులతో -అంటే ఏడేళ్ళలోపు జైలు శిక్ష పడగల నేరానికి వెంటనే బెయిల్ పొందవచ్చు అన్న మార్పుతో- ఆ చట్టం వాడి తగ్గిపోయింది. అందుకనే దాడి చేసినట్లు నేరం నిరూపితమైతే పదేళ్ళకు తగ్గని జైలు శిక్షతో కొత్త చట్టం రావాలి. కోవిడ్ సమయంలో అమలైన ప్రజారోగ్య సేవల చట్టం తరహాలో. శాంతిభద్రతలు, ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలో ఉన్న అంశాలే కావచ్చు కానీ, ఆరోగ్య సేవలపై దాడులు దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. దాన్ని నియంత్రించడానికి కఠినంగా వ్యవహరించడంలో తప్పేముంది ఇక రెండో విషయం. ఆసుపత్రులకు భద్రత, రక్షణ పెంచకపోతే ఎంత గొప్ప చట్టమున్నా, ప్రయోజనం స్వల్పం. ఆధునిక పర్యవేక్షణా వ్యవస్థ అందుబాటులో ఉంచడంతోబాటు వెంటనే స్పందించే టీములు, కొంత భద్రతా సిబ్బందిని కేటాయించడం అవసరం. ఉద్వేగాలతో రోగి బంధువులు ఉంటారు. బ్యాడ్ న్యూస్‌ని తట్టుకోలేని స్థితిలో ఉండొచ్చు. వారిని వైద్యంపై, చట్టంపై అవగాహనా కార్యక్రమాలతో ఒప్పించవచ్చు. వీటితోబాటు జూనియర్ వైద్యులు ఎంత అసౌకర్యాల నడుమ, ఎక్కువ పని గంటలతో వృత్తి నిర్వహిస్తున్నారో ఈ ఆందోళన సమయంలో తెలిసివచ్చింది. వాటిపై కూడా దృష్టి సారించాలి. పరిస్థితి చక్కదిద్దడానికి సమగ్రమైన కార్యాచరణ కావాలి. ఇది సామాజిక బాధ్యత. అందులో పెద్ద పాత్ర కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలది.

## మండుతున్న ఇజ్రాయెల్ భీకర యుద్ధం- ప్రతీకార దాడులు



ఊహించినట్టే- ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా దండెత్తింది. భీకర యుద్ధానికి తెర తీసింది. డజన్ల కొద్దీ అత్యాధునిక కట్యూషా రాకెట్లను సంధించింది. ఈ దాడుల్లో పలువురు గాయపడ్డారు. ఎంతమంది మరణించి ఉండొచ్చనేది ఇంకా తెలియరావట్లేదు. ఈ ఘటనతో ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతం అట్టుడికిపోతోంది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ దాడులను ఇజ్రాయెల్ తిప్పికొడుతోంది. హెజ్బొల్లా స్థావరాలపై భారీగా రాకెట్లను సంధించింది. లెబనాన్ భూభాగంపై కెఫార్ కిలా, డెర్ సిర్యాన్ ప్రాంతాలపై రాకెట్లను సంధించింది. ప్రతిదాడికి దిగింది. ఇజ్రాయెల్‌తో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలు ఈ రెండు కూడా. హెజ్బొల్లా.. లెబనాన్‌కు చెందిన షియా ఇస్లామిస్ట్ మిలిటెంట్ గ్రూప్. అక్కడ రాజకీయ పార్టీగానూ గుర్తింపు ఉంది. 1992లో హసన్ నస్రల్లా, అబ్బాస్-అల్-ముసావి, అలీ అక్బర్ మొహ్తా, సుభి అల్- తుఫాయిల్.. దీన్ని నెలకొల్పారు. మధ్య తూర్పు దేశాల్లో ఇస్లాంను మరింత బలంగా విస్తరించాలనేది దీని లక్ష్యం. ఇరాన్.. హెజ్బొల్లాకు ముందు నుంచీ అన్నీ రకాలుగా సహాయ సహకారాలను అందిస్తోంది. తాజాగా ఇజ్రాయెల్‌పై దాడి చేయడానికీ ఇరాన్ సైనిక, ఆయుధ సామాగ్రిని సమకూర్చిందని చెబుతున్నారు. తేలికపాటి రాకెట్లను మోసుకెళ్లే సామర్థ్యం ఉన్న అత్యాధునిక డ్రోన్లు, ఇతర ఆయుధాలను ఇదివరకే హెజ్బొల్లాకు అందించినట్లు అక్కడి మీడియా అంచనా వేసింది. ఇస్లామిక్ రెసిస్టెన్స్ మూమెంట్ హమాస్ రాజకీయ విభాగం అధినేత ఇస్మాయిల్ హనియా ఇటీవలే టెహ్రాన్‌లో దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. ఇస్మాయిల్‌తో పాటు ఆయన వ్యక్తిగత అంగరక్షకుడొకరు దుర్మరణం పాలయ్యారు. ఇస్మాయిల్ బస చేసిన ఓ భవనంపై గుర్తు తెలియని వ్యక్తులు భీకర దాడికి దిగారు. ఈ దాడి వెనుక ఇజ్రాయిల్ ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్ ఏ క్షణమైనా ఇజ్రాయెల్‌పై యుద్ధానికి దిగొచ్చనే ఆందోళన మొదటి నుంచీ ఉంది. మధ్య తూర్పు దేశాల గగనతలాన్ని మూసివేశారు. ఇతర దేశాలకు చెందిన పౌర, సైనిక విమానాలు ఈ మార్గంలో ప్రయాణించకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. అప్పట్లో భారత్ సైతం.. ఇజ్రాయెల్‌లో నివసించే తన దేశ ప్రజల కోసం అడ్వైజరీని ఇదివరకే జారీ చేసింది కూడా. ఇస్మాయిల్ హనియా హత్యకు నిరసనగా హెజ్బొల్లా ఇప్పుడీ దాడులకు దిగింది. ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన మెరాన్ క్యాంప్‌తో పాటు ఆక్రమిత గోలన్ హైట్స్‌లోని నాలుగు చోట్ల గల 11 సైనిక శిబిరాలు, బ్యారక్‌లపై 320కి పైగా కట్యూషా రాకెట్లను సంధించినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 12 కిలోమీర్ల వరకు గల ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు సాగినట్లు అల్ జజీరా వెల్లడించింది. నష్టం భారీగా ఉండొచ్చని అంచనా వేసింది. సరిహద్దులను పంచుకుంటోన్న ప్రాంతాలన్నీ ఇప్పుడు మిలటరీ జోన్‌గా మారినట్లు తెలిపింది. హెజ్బొల్లా దాడులతో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఎమర్జెన్సీని ప్రకటించింది. 48 గంటల పాటు దేశంలో అత్యయిక పరిస్థితి అమలులో ఉంటుందని రక్షణ మంత్రి తెలిపారు. సరిహద్దుల్లో గల జనావాసాలను ఖాళీ చేయించామని, ఆయా ప్రాంతాల్లో సైన్యాన్ని అదనంగా మోహరింపజేశామని అన్నారు. అదే సమయంలో ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు దిగింది. వందకు పైగా మిలటరీ ఎయిర్ క్రాఫ్ట్‌లను బరిలో దింపింది. లెబనాన్ భూభాగంపై గల హెజ్బొల్లా స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపించాయా ఎయిర్ క్రాఫ్ట్స్. తాజాగా చోటు చేసుకున్న ఈ ఘటనతో మధ్య తూర్పు దేశాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# మహిళల రక్షకు కొత్త చట్టాలు..

## ఎవ్వరినీ వదలం.. ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: మహిళలపై నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు చట్టాన్ని మరింత పటిష్ఠంగా, కఠినతరం చేస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. ఈరోజు మహారాష్ట్ర జల్గావ్‌లోని లఖపతి దీదీ సదస్సులో ఏర్పాటు చేసిన సభకు మోడీ హాజరై ప్రసంగించారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన నేపథ్యంలో జనాల ఆగ్రహావేశాల మధ్య ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. నేరస్థులను వదిలిపెట్టబోమని.. వారిని రక్షించే వారిని కూడా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. 'ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, పోలీసు శాఖలు ఇలా ఎవరి ప్రమేయం ఉన్నా వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు వస్తూ పోతూనే ఉంటాయి. ముందు మహిళలను మనం కాపాడుకోవాలి. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించి మహిళల కోసం కొత్త నిబంధనలను రూపొందించాం. ఈ రోజు నేను దేశంలోని ప్రతి రాజకీయ పార్టీకి మరోసారి చెబుతున్నాను. మహిళలపై నేరం క్షమించరాని పాపమని రాష్ట్ర ప్రభుత్వాలు తెలుసుకోవాలి. దోషి ఎవరైనప్పటికీ, అతన్ని విడిచిపెట్టకూడదు. దోషికి సాయం చేసే వారిని వదిలి పెట్టం. ఆసుపత్రి, పాఠశాల, కార్యాలయం లేదా పోలీసు వ్యవస్థ ఏదైనా.. ఏ స్థాయిలో నిర్లక్ష్యం జరిగినా అన్నింటినీ లెక్కిస్తాం." అని ప్రధాని హెచ్చరించారు. ప్రధాని ఇంకా మాట్లాడుతూ.. "మహిళల రక్షణ కోసం కొత్త చట్టాలను రూపొందిస్తున్నాం. గతంలో ఎఫ్ఐఆర్‌లు నమోదు కాలేదని ఫిర్యాదులు వచ్చాయి. బీఎన్ఎస్ లో అనేక సవరణలు చేశాం. మహిళ పోలీసు స్టేషన్‌కు వెళ్లకూడదనుకుంటే, ఆమె ఇ-ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయవచ్చు. ఇ-ఎఫ్ఐఆర్‌ను ఎవరూ మార్చలేరు. ప్రస్తుతం బీఎన్ఎస్ లో సవరణలు చేశాం. మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర అండగా ఉంటుంది." అని వ్యాఖ్యానించారు.

# మిస్ ఇండియాలో దళితులు లేరు..

## రాహుల్ గాంధీవి "బాల బుద్ధి" వ్యాఖ్యలు..





"మిస్ ఇండియా" పోటీల్లో దళితులు, ఆదివాసీలు లేరంటూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ సెటైర్లు వేస్తోంది. ఆయన చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం "బాల బుద్ధి" నుంచి మాత్రమే వస్తాయని ఆయన అన్నారు. కులగణనను డిమాండ్ చేస్తూ ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరిగిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. 90 శాతం జనాభా భాగస్వామ్యం లేకుండా భారతదేశం సరిగా పనిచేయదని శనివారం అన్నారు. దళిత, ఆదివాసీ(గిరిజన), ఓబీసీ మహిళలు లేని మిస్ ఇండియా జాబితాను తాను చూశానని అన్నారు. కొందరు క్రికెట్, బాలీవుడ్ గురించి మాట్లాడుతారు, కానీ ఎవరూ చెప్పులు కుట్టేవారు గురించి మాట్లాడరని అన్నారు. మీడియాలో యాంకర్లలో కూడా 90 శాతం మంది లేరని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కిరణ్ రిజిజు స్పందిస్తూ.. దేశానికి ద్రౌపది ముర్ము గిరిజనురాలైన మొదటి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి ఓబీసీకి చెందినవారు, అనేక మంది ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు కేబినెట్ మంత్రులుగా ఉన్నారని అన్నారు. " రాహుల్ గాంధీ మిస్ ఇండియా పోటీలు, చలనచిత్రాలు, క్రీడలలో రిజర్వేషన్లు కోరుకుంటున్నాడు! ఇది 'బాలక్ బుద్ధి' సమస్య మాత్రమే కాదు, అతనిని ఉత్సాహపరిచే వ్యక్తులు కూడా అంతే బాధ్యత వహిస్తారు!" అని కిరణ్ రిజిజు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పిల్లల తెలివితేటలు వినోదానికి మంచివి కావచ్చు, కానీ మీ విభజన వ్యూహాలలో వెనకబడి వర్గాలను ఎగతాళి చేయొద్దు అని సూచించారు. రాహుల్ గాంధీ జీ, ప్రభుత్వాలు మిస్ ఇండియాని ఎంపిక చేయవు, ప్రభుత్వాలు ఒలింపిక్స్‌కి క్రీడాకారుల్ని ఎంపిక చేయవు, ప్రభుత్వాలు సినిమాల్లో నటీనటుల్ని ఎంపిక చేయవని అన్నారు. అలాగే, ఐఏఎస్, ఐపీఎష్, ఐఎఫ్ఎష్ వంటి అన్ని టాప్ రిక్రూట్మెంట్లలో రిజర్వేషన్లు మార్చడానికి సుప్రీంకోర్టు అంగీకరించదని రాహుల్ గాంధీనే స్పష్టం చేశారు. అయితే, అతను భారత రాష్ట్రపతిగా గిరిజనురాలు ఉండటం, ప్రధానిగా ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఉండటాన్ని చూడటం లేదు అని అన్నారు.కులగణన డిమాండ్‌తో రాహుల్ గాంధీ దేశాన్ని విభజించేందుకు డిమాండ్ చేస్తున్నారని బీజేపీ మండిపడుతోంది.

# ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా..

## చెరువులను ఆక్రమించిన వారి భరతం పడతాం

**హైదరాబాద్, :** ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలు కూలగొడుతున్నామని, చెరువులు ఆక్రమించిన వారి భరతం పడతాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.



శ్రీకృష్ణుడి భగవద్గీత బోధనానుసారం చెరువులను కాపాడుతున్నామన్నారు. కొందరు శ్రీమంతులు విలాసాల కోసం చెరువుల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించారని, వాటి నుంచి వచ్చే డ్రైనేజీ నీరు చెరువుల్లో కలుపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరంను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సీఎం పేర్కొన్నారు. హరేకృష్ణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత శేష స్థాపన ఉత్సవంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. 'హైదరాబాద్ లేక్ సిటీ, గండిపేట, ఉస్మాన్ సాగర్.. హైదరాబాద్ దాహార్తిని తీర్చుతున్నాయి. కొందరు ధనవంతులు విలాసాల కోసం చెరువుల పక్కనే ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. ఆ ఫామ్‌హౌస్‌ల నుంచే వచ్చే డ్రైనేజీ నీరును చెరువుల్లో కలుపుతున్నారు. చెరువుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత భవిష్యత్ తరాల కోసం చేపట్టాం. హైదరాబాద్ నగరంను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చెరువులను ఆక్రమించిన వారి భరతం పడతాం. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను వదిలేది లేదు. ఒత్తిడి వచ్చినా.. మిత్రులకు ఫామ్‌హౌస్‌లు ఉన్నా వదలం. అక్రమణదారుల చర నుంచి చెరువులకు విముక్తి కలిగిస్తాం. అక్రమ కట్టడాలకు స్ఫూర్తి భగవద్గీతే. అధర్మం ఓడాలంటే యుద్ధం తప్పదన్న కృష్ణుడి మాటలు నాకు స్ఫూర్తి' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 'రాజకీయం కోసమే.. నాయకులపై కక్ష్య కోసమే కూల్చివేతలు చేయడం లేదు. అక్రమ నిర్మాణాలు వదిలేస్తే.. నేను ప్రజా ప్రతినిధిగా విఫలమైనట్లే. శ్రీకృష్ణుడి గీతాబోధన అనుసారమే ఈ అక్రమ నిర్మాణాల కూల్చివేత. చెరువుల ఆక్రమణదారుల్లో ప్రభుత్వాలను ప్రభావితం చేసేవారున్నారు, ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములైన వారు కూడా ఉండవచ్చు, సమాజాన్ని ప్రభావితం చేసేవారు ఉండవచ్చు.. వారెవరిని పట్టించుకోను. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చెరువులను ఆక్రమించిన వారి భరతం పడతాం' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కి భారీ వర్ష సూచన.. ఆ జిల్లాకు ఎల్లో అలెర్ట్ జారీ..!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది వాతావరణ శాఖ. వాతావరణ శాఖ ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. సముద్ర తీరం వెంబడి 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని సూచించింది వాతావరణ కేంద్రం.ఈ తరుణంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, కర్నూలు, బాపట్ల వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తీరప్రాంతంలో అలల వేగం పెరుగుతుందని వెల్లడించారు. అంతర్వేది నుంచి పెరుమల్లాపురం, కృష్ణా తీరంలో నాచుగుంట నుంచి పెద్ద గొల్లపాలెం వరకు అతివేగంతో అలలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసారు.

# అభివృద్ధి వేగానికి పెట్టుబడుల ఇంధనం




"ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాలుగవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్‌లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలి. అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలి!" ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా చేసిన అమెరికా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలివి. ఇది సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి రెండో విదేశీ పర్యటన. బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లోనే దావోస్ పర్యటన చేసి రూ.40,232కోట్ల పెట్టుబడులను రాబట్టారు. తాజాగా ఏడు రోజుల అమెరికా, రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలలో అమెరికా నుంచి రూ.31,502 కోట్లు, దక్షిణ కొరియా నుంచి రూ.4500 కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. దీంతో సుమారు 30,750 పైగా ఉద్యోగాలు రానున్నాయి. తాము ఇచ్చిన రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్‌కు ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే విజన్‌తో ముందుకు సాగుతోంది. అమెరికా పర్యటనలో భాగంగా మొదటగా ప్రముఖ అంతర్జాతీయ ఐటీ దిగ్గజ కంపెనీ కాగ్నిజెంట్ ప్రతినిధులతో జరిగిన సమావేశం విజయవంతమైంది. హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ 10 లక్షల చదరపు అడుగులతో భారీ విస్తరణ చేపట్టనున్నట్టుగా ప్రకటించడం శుభపరిణామం. దీంతో సుమారు 15వేల మందికి ఉద్యోగావకాశం లభిస్తుంది. ఉద్యోగావకాశాలే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో పాటు ఇతర ఆధునాతన సాంకేతిక రంగాలలో ప్రగతిని సాధించేందుకు మార్గం ఏర్పడింది. అమెరికాకు చెందిన వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సంస్థ రూ.839 కోట్లతో పెట్టుబడులను పెట్టేందుకు ముందుకొచ్చింది. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించేందుకు వి-హబ్‌లో మరో రూ.42 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఒప్పదం కూడా చేసుకుంది. బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ బయో ప్లాంట్‌ను రూ.1000 కోట్లతో హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. మరోవైపు టెక్నాలజీ, సర్వీసెస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసీఎం సంస్థ సైతం నగరంలో విస్తరణకు ముందుకొచ్చింది. ప్రముఖ ఫార్మా కంపెనీ వివింట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో రూ.400 కోట్లతో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. 2025 నుంచి కార్నింగ్ వాణిజ్య సంస్థ ఉత్పత్తిని చేపట్టేందుకు అంగీకరించింది. ఆర్థికపరమైన సేవల్లో పేరొందిన అమెరికా బహుళ జాతి సంస్థ చార్లెస్ స్క్వాబ్ సెంటర్ భారత్‌లోనే తొలి కేంద్రంగా హైదరాబాద్‌లో ఏర్పాటుకు ముందుకొచ్చింది. ప్రముఖ టెక్ దిగ్గజం అడోబ్ సంస్థ సీఈఓ శంతను నారాయణ్ హైదరాబాద్ 4.0 సిటీ నిర్మాణం, స్కిల్ వర్సిటీ, ఏఐలో భాగమయ్యేందుకు అంగీకరించడం హర్షించదగిన విషయం. ఇదే కాకుండా గ్రీన్ డేటా సెంటర్‌ను రూ.3,350 కోట్ల పెట్టుబడులతో నిర్మిస్తామని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కేపబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్టుగా ప్రకటించింది. తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలతో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యం కానుంది. తెలంగాణలో స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, హెల్త్‌కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించే అవకాశం ఉంది. అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్‌ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించడం గొప్ప పరిణామం. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ప్రాధామ్యాల అమలుకు కావాల్సిన సహకారాన్ని అందించేందుకు ప్రపంచ బ్యాంకు కూడా ముందుకు రావడం మరో గొప్ప విజయం. రాష్ట్రంలో పెట్టుబడులకు దక్షిణ కొరియా కూడా ముందుకు రావడం మంచి పరిణామం. హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు కొరియాకు చెందిన 25 అగ్రశ్రేణి కంపెనీలు అంగీకరించాయి. దీంతో హైదరాబాద్‌తో పాటు వరంగల్ అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనే విషయం స్పష్టమైంది. ఏది ఏమైనప్పటికీ స్వయంగా ముఖ్యమంత్రే రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడుల కోసం చేసిన ప్రయత్నం విజయవంతం కావడం హర్షించదగిన విషయం. తాము ఇచ్చిన తెలంగాణను దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్‌కు ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే విజన్‌తో ముందుకు సాగుతోంది. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలలో కుదిరిన ఒప్పందాలతో సుమారు 30,750 పైగా ఉద్యోగాలు రానున్నాయి.

# శాంతి - దౌత్యం



గత నెలలో భారత ప్రధాని నరేంద్రమోదీ రష్యాలో పర్యటించి ఆ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను గాఢంగా ఆలిగనం చేసుకున్నారు. ఆరువారాల అనంతరం ఇప్పుడు తన పర్యటనలో పోలెండ్ నుంచి రైల్లో వెళ్ళి ఉక్రెయిన్ అధ్యక్షుడిని కూడా అదే తీరున గాఢంగా కౌగలించుకున్నారు. సన్నిహితులని తాను అనుకొనే విదేశీప్రముఖులతో భేటీ అయిన సందర్భాల్లో భారత ప్రధాని ఈ తీరున వారిపట్ల ప్రేమాభిమానాలు ప్రదర్శించడం పదేళ్ళుగా చూస్తున్నదే. కానీ, దాదాపు రెండున్నరేళ్లుగా యుద్ధంలో పరస్పరం కత్తులు దూసుకుంటున్న పుతిన్-జెలెన్‌స్కీలు ఇద్దరినీ నరేంద్రమోదీ కొద్దిరోజుల తేడాలో ఒకేలా అక్కున చేర్చుకోవడం అనేకులను ఆకర్షిస్తున్నది. వారిద్దరి ప్రతిస్పందనల్లో ఎంతో తేడా ఉన్నా, మోదీ మాత్రం ఒకేవిధంగా వ్యవహరించారని కొందరు మెచ్చుకుంటున్నారు. రష్యాలో నరేంద్రమోదీ ఉన్నసమయంలోనే ఉక్రెయిన్‌లోని పిల్లల ఆస్పత్రిమీద బాంబుదాడులు జరిగి పెద్దసంఖ్యలో పిల్లలు మరణించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు ఎంతో తెలివిగా ధ్వంసమైన ఆస్పత్రి ఫోటోలను ట్విటర్‌లో పోస్టుచేస్తూ, అతిపెద్ద ప్రజాస్వామ్యదేశాధినేత ఓ క్రూరుడైన నేరగాడిని కౌగలించుకున్న ఘట్టం అంటూ పుతిన్-మోదీ ఆలింగనాన్ని ఉటంకించారు. మోదీ రష్యా పర్యటన శాంతియత్నాలకు తీవ్ర విఘాతమని కూడా జెలెన్‌స్కీ దెప్పిపొడిచారు. రష్యాతో యుద్ధం మొదలైన తరువాత జెలెన్‌స్కీ భారతదేశాన్ని నేరుగా తప్పుబట్టడం అదే తొలిసారి. ముచ్చటగా మూడోసారి ప్రధాని అయిన తరువాత నరేంద్రమోదీ తన తొలిపర్యటనకు పొరుగుదేశాలను కాక రష్యాను ఎంచుకుంటే, అది ఎందుకో అంతగా కలిసిరాలేదు. ఇప్పుడు జెలెన్‌స్కీ ప్రవర్తన కాస్తంత గంభీరంగా, భిన్నంగా కనిపించినప్పటికీ మోదీ దానిని గుర్తించనట్టుగానే వ్యవహరించారు. జెలెన్‌స్కీ భుజంమీద చేయివేసి ఉంచడం, మరీ ముఖ్యంగా యుద్ధంలో మరణించిన పిల్లల స్మృతికేంద్రాన్ని సందర్శించి నివాళులు అర్పించడం వంటివి భారతదేశం తన దౌత్యవ్యవహారాల్లో స్వతంత్రంగా ఉంటుందన్న సందేశాన్నిస్తాయి. ఉక్రెయిన్ వేరుపడిన తరువాత భారతప్రధాని ఆ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం. దాదాపు పూర్తిగా నేలమట్టమైపోయిన దేశంలో, ఒకపక్క యుద్ధం జరుగుతూంటే వెళ్ళిరావడం నిజానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. గతనెలలో రష్యా పర్యటనమీద ఉక్రెయిన్‌తోపాటు పాశ్చాత్యదేశాలనుంచి కూడా విమర్శలు ఎదుర్కొన్న నేపథ్యంలో భారత్‌కు దౌత్యపరంగా ఇది అవసరమే. ఉక్రెయిన్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రధాని అక్కడ కాలూనడం ద్వారా, ఆ దేశాన్ని విస్మరించలేదని, దాని బాధలు, సమస్యల పట్ల తనకు పట్టింపు ఉన్నదని భారత్ చెప్పినట్టు అయింది. మోదీతో తన మనసులో ఉన్నది చెప్పడానికి జెలెన్‌స్కీ కూడా సందేహించలేదు. తటస్థంగా కాదు, పూర్తిగా మా పక్షాన ఉండండి అని ఆయన అంటే, శాంతివైపు ఉన్నామని మనదేశం నిర్మొహమాటంగా చెప్పింది. మహాత్మాగాంధీ, బుద్ధుడూ జన్మించిన భారతదేశం ఆదినుంచీ శాంతికోసమే కట్టుబడివుందని మోదీ వ్యాఖ్యానించారు. భారతదేశం అతిగొప్పదేశమని, శాంతిసాధనలో కీలకభూమిక నిర్వహించగలదని అంటూనే, యుద్ధం ముగియాలంటే తనవైపు ఉండాలంటున్నారు జెలెన్‌స్కీ. పరమ దుర్మార్గుడైన పుతిన్ కారణంగానే యుద్ధం మొదలైందని, తమమీద అకారణంగా కక్షకట్టాడనీ చెప్పుకొస్తూ, చమురు దిగుమతులను తగ్గించుకొని పుతిన్‌నూ, రష్యా ఆర్థికశక్తిని దెబ్బతీయాలన్నది జెలెన్‌స్కీ వ్యాఖ్యల సారాంశం. భారత ప్రధాని అక్కడ కొద్దిగంటలు మాత్రమే ఉన్నప్పటికీ ఆయన పర్యటనకు విశేష ప్రాచుర్యం లభించింది. యుద్ధంలో ఉన్న ఈ రెండుదేశాల్లోనూ పర్యటించిన ఇతరదేశాధినేతల సంఖ్య చాలాతక్కువ. మోదీ శాంతిదూతగా వ్యవహరించాలని ఉక్రెయిన్ కోరుకుంటోంది. యుద్ధం వల్ల సమస్యలు పరిష్కారం కాబోవనీ, యుద్ధాన్ని ముగించాలనీ మోదీ ఇప్పటికే పలుపర్యాయాలు స్పష్టంచేశారు. పుతిన్‌తో ప్రత్యక్షంగా భేటీ అయిన సందర్భాల్లో కూడా అదే విషయాన్ని చెప్పారు. గతనెలలోనూ తాను పుతిన్‌తో అదేమాట చెప్పానని ఇప్పుడు జెలెన్‌స్కీ సమక్షంలో వ్యాఖ్యానించడంతో పాటు, త్వరలోనే యుద్ధం ముగిసి శాంతిస్థాపన జరగాలని తాను గట్టిగా కోరుకుంటున్నట్టు కూడా మోదీ ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధం ఆరంభమైన తరువాత గతనెల రష్యాలోనూ, ఇప్పుడు ఉక్రెయిన్‌లోనూ మోదీ తొలిసారిగా పర్యటించారు. ఈ పర్యటనలు ఆ యుద్ధం ముగింపుదిశగా ఉపకరిస్తే కచ్చితంగా సంతోషించాల్సిందే.

# గాలిలో దీపంలా.. ఆనకట్టల భద్రత!



ఆనకట్టలు ఆధునిక భారతావని అభివృద్ధికి చిహ్నాలు. అందుకే బాక్రానంగల్ ఆనకట్ట నిర్మాణం ప్రారంభిస్తూ ఆనకట్టలు ఆధునిక భారతదేశం దేవాలయాలు అన్నారు మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ. క్రీ.శ. రెండవ శతాబ్దంలో రాజు కరికాల చోళుడు మొదటి ఆనకట్టగా కల్లనై డ్యామ్ నిర్మించాడు. ఇప్పుడు 6వేల ఆనకట్టలతో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఈ డ్యామ్‌లలో 80 శాతానికి పైగా నిర్మించి 25 ఏళ్లు దాటినవి కాగా 234 డ్యాముల వయస్సు వందేళ్లు దాటింది. ఇప్పుడు వాటి భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. డ్యాముల భద్రత, నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం దార్శనిక దృష్టితో 2021లో ఆనకట్టల భద్రతా చట్టం (డిఎస్ఏ) రూపొందించడం జరిగింది. ఆనకట్ట నిఘా, తనిఖీ, భద్రతపై జాతీయ కమిటీ, కేంద్ర స్థాయిలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) రాష్ట్ర స్థాయిలో డ్యామ్ భద్రత కమిటీ ఏర్పాటు చేయడం తప్పనిసరి అని ఈ చట్టం నిర్దేశిస్తోంది. అంతే కాకుండా డ్యామ్ వద్ద ప్రత్యేక డ్యామ్ సేఫ్టీ యూనిట్‌ని కలిగి ఉండాలి. క్రమం తప్పకుండా సమగ్ర భద్రతా మూల్యాంకనాలను నిర్వహించాలి. ప్రధానంగా డ్యామ్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ ఏజెన్సీలు కలిసి పనిచేసి ఆనకట్టల భద్రతను నిర్ధారించాల్సి ఉంటుంది.

**సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం**

ఆనకట్టల భద్రత, నిర్వహణ విషయంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందువలన ఆనకట్టల భద్రతా చట్టం (డిఎస్ఏ) నిష్ప్రయోజనంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం కేవలం ఉచితాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, అత్యంత ముఖ్యమైన సాగునీరు అందించే ప్రాజెక్టుల ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారు. ఇక ఏపీలో అయితే గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగినంత నిర్లక్ష్యం, విధ్వంసం బహుశా ఎన్నడూ జరగలేదు. రెండు తెలుగు రాష్ట్రాలలోని సుమారు 13 లక్షల ఎకరాలకు సాగు నీరందించే శ్రీశైలం ప్రాజెక్టులో డ్యాం ఎదురుగా వంద మీటర్ల లోతున భారీ గొయ్యి ఏర్పడి డ్యాం భద్రతకే ముప్పులా పరిణమిస్తోంది. దీని మరమ్మత్తులకు రూ.10 కోట్లు అవసరమని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఏప్రాన్, షార్ట్ కాంక్రీటింగ్ పనులు, ఇతర మరమ్మతులకు రూ.174 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపితే గత ప్రభుత్వం ఇచ్చింది రూ.10 లక్షలు మాత్రమే.

**అన్ని ప్రాజెక్టులూ అధ్వానంగా...**

ఉమ్మడి గోదావరి జిల్లాల్లో సుమారు 10.16 లక్షల ఎకరాలకు సాగు నీరందించే ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ 175 గేట్లలో దాదాపు 100 గేట్లకు మరమ్మత్తులు చేయాల్సి ఉంది. పులిచింతల ప్రాజెక్టులో గేట్ల నిర్వహణ సరిగా లేక 2021 ఆగస్టు 5న 16వ నెంబరు గేటు కొట్టుకుపోయింది. గేట్ల నిర్వహణకు, ఇతర పనులకు అధికారులు ప్రతిపాదించిన రూ.1.66 కోట్లు నిధులు ఇవ్వనందున పైనుండి వరద నీరొస్తున్నా పూర్తి స్థాయిలో నింపకుండా, దిగువకు వదిలేసారు. గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్ల మార్పిడికి రూ.3 కోట్లు ఇవ్వకపోవడం వలన 2022 ఆగస్టు 31న మూడో నంబరు గేటు, మరుసటి ఏడాది రెండో నంబరు గేటు కొట్టుకుపోయాయి. 2021లో పింఛా ప్రాజెక్టు మట్టికట్ట కొట్టుకుపోయింది. అదే ఏడాది ప్రాజెక్టు నిర్వహణా లోపం వల్ల అన్నమయ్య జలాశయం మట్టికట్ట కొట్టుకుపోయి 39 మంది అసువులు బాసారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సుంకేసుల, మైలవరం, జూరాల, నెల్లూరు జిల్లాలోని సోమశిల, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎగువ పెన్నా తదితర జలాశయాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వనందువలన అధ్వానంగా మారింది. డ్రిప్-2 పథకం క్రింద ప్రాజెక్టు మరమ్మత్తులకు కేంద్రం నుండి 70 శాతం నిధులు వచ్చే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేదు.

**పోలవరం నుంచి తుంగభద్ర దాకా...!**

ఇక ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రస్తుత స్థితిగతులు, నిర్మాణ జాప్యానికి, వ్యయం పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ సంస్థను మార్చడం, భూసేకరణ - సహాయ పునరావాస కార్యక్రమాల్లో తీవ్ర జాప్యం, ఆమోదం పొందిన డిపిఆర్‌లోని డిజైన్లలో మార్పులు కారణమని ఇటీవలే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పింది. కర్ణాటక, తెలంగాణ, రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగు నీరందించే తుంగభద్ర జలాశయం నిండుగా ఉన్న సమయంలో 19వ నెంబరు గేటు ఇటీవలే కొట్టుకుపోయింది. అప్రమత్తమైన ప్రభుత్వం గేట్ల రూపకల్పన నిపుణుడు నాగినేని కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో ఇంజనీర్ల బృందం కొట్టుకుపోయిన క్రస్ట్ గేట్ స్థానంలో స్టాప్ లాగ్ గేటు బిగించి నీటి వృధాను అరికట్టింది.

**నీరు సముద్రం పాలైతే బాధ్యతెవరిది?**

ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, వందల, వేల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టుల నిర్వహణకు ప్రభుత్వాలు నిధులు సక్రమంగా, సకాలంలో విడుదల చేయనందున నిర్వహణ పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఫలితంగా నిర్వహణా లోపం వల్ల తరచూ గేట్లు కొట్టుకుపోయి జలాశయాల్లోంచి అత్యంత విలువైన నీరు సముద్రం పాలై, ప్రాజెక్టు పరిధిలోని లక్షల ఎకరాలు సాగుకు నోచుకోని పరిస్థితి దాపురిస్తోంది. డ్రిప్ పథకాన్ని ఉపయోగించుకుని పాతతరం నాటి జలాశయ ప్రాజెక్టుల ఆధునికీకరణ, అవసరమైన జలాశయాల మరమ్మత్తులు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద కాకుండా ప్రాజెక్టు స్థాయిని బట్టి ప్రాజెక్టు భద్రత, నిర్వహణ కోసం విధిగా నిధులు కేటాయించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తాగునీరు, సాగునీరు, జలవిద్యుత్, వరదల రక్షణ, నానాటికీ పెరుగుతున్న నీటి డిమాండ్‌ను తీర్చడంలో బహుముఖ పాత్ర పోషిస్తున్న జలాశయాల రక్షణకు, నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం తమ ప్రథమ బాధ్యత అని ప్రభుత్వాలు గుర్తెరగాలి.



# బెర్రీ కోకలో పిసీ వీపందం చూడు



ఇక్కడ గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఫోజ్ చూశాక ఫ్యాన్స్ ఇలా కామెంట్ చేస్తున్నారు. ప్రియాంక చోప్రా బెర్రీ రెడ్ చీరలో షో స్టాపర్ గా నిలిచింది. అయితే ఈ గెటప్ తో ఎక్కడ మెరిసింది? అని ప్రశ్నిస్తే.. తన సోదరుడు సిద్ధార్థ్ పెళ్లికి అటెండయిన పీసీ ఇలా వేడుక ఆద్యంతం సెంటరాఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఈ వేడుకకు భారీగా సినీసెలబ్రిటీలు అటెండయ్యారు. దేశీ గర్ల్ ప్రియాంక చోప్రా జోనాస్ కి ఈ కస్టమ్ మేడ్ డిజైనర్ డ్రెస్ ని ఎవరు రూపొందించారు? అంటే ది గ్రేట్ మనీష్ మల్హోత్రా అని కూడా చెబుతున్నారు. ఆమె స్టైలిస్ట్ అమీ పటేల్ ఇన్‌స్టాలో - పీసీలీషియస్ బెర్రీలిషియస్ - అని రాసింది. నీష్ డిజైనర్ లుక్ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. బోల్డ్ అండ్ బెర్రీలీషియస్ కస్టమ్ మేడ్ చీర అదే రంగులో 3%ణ% ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌తో పీసీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ఈ చీర కూడా 3%ణ% ఎంబ్రాయిడరీ టోన్‌ను కలిగి ఉంది. ప్రియాంక తన సోదరుడు సిద్ధార్థ్ చోప్రా వివాహ వేడుకల కోసం ఈ చీరను ప్రత్యేకంగా డిజైన్ చేయించారని సమాచారం. ఆ ఒక్క లుక్కుతో పెళ్లిలో అహూతులను పీసీ కిల్ చేసింది. బెర్రీ చీరలో రియల్ స్టన్నర్ గా మెరిసిపోయింది. ప్రియాంక ధరించిన ఆభరణాలు అంతే ఖరీదైనవి. ఆకర్షణీయమైనవి.. చోకర్ -ముత్యాలు, కెంపులు -వజ్రాలతో అలంకరించిన లేయర్డ్ నెక్లెస్, డైమండ్ బ్రాస్‌లెట్‌తో కూడిన బల్గారి ఆభరణాలతో తన రూపాన్ని మరింత మెరుగుపరిచింది. రీగల్ సెట్ లో ప్రియాంక దేశీ గ్లామ్ లుక్ హీట్ పెంచింది. 2024లో మరో అద్భుతమైన మూవ్ మెంట్ ఇది అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. సెలబ్రిటీ స్టైలిస్ట్ అమీ పటేల్‌కు ప్రియాంక వైబ్‌ని ఎలా సెలబ్రేట్ చేయాలో సూపర్బ్ గా తెలుసు! అని కూడా కితాబిచ్చేస్తున్నారు. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఫ్లోరియన్ హురెల్ రూపొందించిన రెట్రో హై మెస్సీ బన్ హెయిర్ స్టైల్ ప్రియాంక లుక్ కి మరో అదనపు ఆకర్షణ. సిగ్నేచర్ బోల్డ్ లిప్ కలర్‌తో స్టైలిష్ లుక్‌ని వందశాతం ఫుల్ ఫిల్ చేసింది పీసీ. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోలలో తన ప్రియమైన స్నేహితురాలు తమన్నా దత్ కూడా పాస్టెల్ చీరను ధరించి కనిపించింది. %-%బెర్రీస్ అండ్ క్రీమ్%-% అనే క్యాప్షన్ ని ఈ చీరకు ఇచ్చింది. చాలా సంవత్సరాలుగా ప్రియాంక మనీష్ డిజైన్‌లను ఉపయోగిస్తోంది. అతడు రూపొందించే అద్భుతమైన డిజైనర్ దుస్తుల్లో చీరకు స్థిరమైన స్థానం ఉంది. దోస్తానా చిత్రంలోని -దేశీ గర్ల్ - పాటలో పీసీ ధరించిన ఖరీదైన చీరను మనీష్ రూపొందించాడు. నీలం ఉపాధ్యాయతో నిశ్చితార్థం చేసుకున్న ప్రియాంక సోదరుడు ఏప్రిల్ 2024లో రోకా వేడుకను జరుపుకున్నారు. ఈ వేడుకకు ప్రియాంక, నిక్ జోనాస్ , వారి కుమార్తె మాల్తీ మేరీ చోప్రా జోనాస్ హాజరయ్యారు.



# చూపు తిప్పనివ్వని 'రంగబలి' హీరోయిన్





మోడలింగ్ చేస్తూ 2019 లో ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో నాల్గవ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ యుక్తి తరేజా. మోడల్ గా చాలా కాలంగా పలు కమర్షియల్స్ లో నటిస్తూ ఉన్న ఈ అమ్మడికి తెలుగు లో నాగ శౌర్య హీరోగా నటించిన రంగబలి సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా నిరాశ పరచడంతో యుక్తి తరేజా కి పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఆమె సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ మళ్లీ ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తోంది. హర్యానా సమీపంలోని కైతల్ ప్రాంతంలో 2000 సంవత్సరంలో పర్వీన్ తరేజా, రీటా తరేజాలకు జన్మించిన యుక్తి తరేజా మోడల్ గా దక్కించుకున్న గుర్తింపు కారణంగా ఇమ్రాన్ హష్మి చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బం లో కనిపించింది. ఆ పాటలో స్క్రీన్ స్పేస్ తక్కువ ఉండటం వల్ల ఈమె కెరీర్ కి ఆ పాట కూడా పెద్దగా హెల్ప్ అయ్యింది లేదు. అయితే ఆ పాట వల్ల పలు ఆఫర్లు ఈ అమ్మడికి వచ్చాయి. మోడల్ గా మరింగా బిజీ అయ్యిందని ఆమె సన్నిహితులు అంటూ ఉంటారు. తాజాగా సోషల్ మీడియాలో అందమైన ఫోటోను షేర్ చేసింది. వైట్ టాప్ తో బ్లూ డెనిమ్ జీన్స్ షార్ట్ తో కన్నుల విందు చేసే విధంగా యుక్తి తరేజా కవ్విస్తూ ఉంది. ఈ స్థాయి అందం కు టాలీవుడ్ లో తగిన గుర్తింపు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు మాత్రం చూపు తిప్పుకోనివ్వని ఈ అమ్మడి అందంకు ఇప్పుడు కాకున్నా ముందు ముందు అయినా తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను వ్యక్తం చేస్తూ ఫోటోలను లైక్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తూ షేర్ చేస్తున్నారు. గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాకు పవన్ బసంశెట్టి దర్శకత్వం వహించాడు. సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నిర్మించాడు. విభిన్నమైన టైటిల్ తో వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ ఎదురైంది. ఈ సినిమా లో నాగ శౌర్య, యుక్తి తరేజాలతో పాటు సత్య, షైన్ టామ్ చాకో, శరత్ కుమార్ మురళి శర్మ ఇంకా ప్రముఖ నటీనటులు నటించారు. కథ విషయంలో నిరాశ పరచినా కూడా కొన్ని పాత్రలు బాగున్నాయనే రివ్యూలు వచ్చాయి.



# లంగావోణిలో జగతి.. నడుముతోనే స్టన్ అయ్యేలా..





తెలుగు టెలివిజన్ రంగం లో ప్రత్యేక గుర్తింపు పొందిన నటీమ ణులలో జ్యోతి రాయ్ ఒకరు. 'జగతి' పాత్రతో ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. ఇటీవల, జ్యోతి తన గ్లామర్ ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో మరింత క్రేజ్ తెచ్చుకుంది. జ్యోతి తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, దర్శకుడు సుకు పూర్వాజ్‌తో వివాహం చేసుకుంది. తన పేరును జ్యోతి పూర్వాజ్‌గా మార్చుకున్న ఆమె, కొత్త పేరుతోనే కాదు, కొత్త లుక్‌తో కూడా ఆకట్టుకుంటోంది. కొన్ని రోజుల క్రితం మినీ డ్రెస్సులో ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఆమె అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక లేటెస్ట్ గా అమ్మడు నల్లని రంగు లంగా వోణిలో అందంగా దర్శనమిచ్చింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ డ్రెస్సులో కనిపించిన జ్యోతి ఈ లుక్ లో ఇంకా అందంగా ఉందంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇంటర్నెట్‌లో జ్యోతి ఫోటోలను చూసిన అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్ గురించి ప్రశంసలు కురిపిస్తున్నారు. మరింత అందంగా కనిపిస్తున్న ఆమె టాటూలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్యాన్స్ ఆమె లుక్‌పై పాజిటివ్ రియాక్షన్లు ఇస్తున్నారు. అభిమానులను ఆకట్టుకుంటూ జ్యోతి తన కెరీర్‌లో కూడా బిజీగా ఉంది. టెలివిజన్‌లో 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా పాపులారిటీ పొందిన ఆమె, వెబ్ సిరీస్‌లు, సినిమాల్లోనూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రస్తుతం జ్యోతి తన భర్త సుకు పూర్వాజ్‌తో కలిసి ప్రముఖ చిత్ర దర్శకుడు రూపొందిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది.పాటు, తన ఈ చిత్రం విజయవంతమైతే, జ్యోతి కెరీర్‌లో కీలక మలుపు తిరగవచ్చు. గ్లామర్‌తో నటనతో కూడా ప్రేక్షకులను మెప్పించడానికి జ్యోతి కృషి చేస్తోంది. తెలుగులో హీరోయిన్‌గా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ నటీమణి, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# సామ్ ఏంటి ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది?



స్టార్ హీరోయిన్ సమంత.. ఈ మధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారిన పడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమెను మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడో పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్ పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంటోంది. హెల్త్ కు సంబంధించిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి.. పికిల్ బాల్ లీగ్ లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీ షర్ట్ లో కాస్త ఫిట్ గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటిజన్లు కామెంట్స్ పెట్టారు. ఇటీవల ముంబైలో జరిగిన అనామికా ఖన్నా %శ ఎడవీ% కలెక్షన్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ కలర్ డ్రెస్ లో సమంత తళుక్కుమంది. ఫాబ్రిక్ పెయింట్ డిజైన్ డ్రెస్ అదిరిపోయినా.. సామ్ పిక్స్ చూసి మాత్రం షాకయ్యామని ఫ్యాన్స్ చెబుతున్నారు. పూర్తిగా ఆమె మారిపోయినట్లు కనిపిస్తోందని అంటున్నారు. అదేంటి ఎందుకు అలా అయిపోయిందని కామెంట్స్ పెడుతున్నారు. ఒక్కసారిగా బాగా వెయిట్ తగ్గడం చూస్తుంటే షాకింగ్ గా ఉందని అంటున్నారు. సామ్ ఫేస్ లో అప్పటి గ్లో కనిపించడం లేదని చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. పర్సనల్ రీజన్ వల్ల సన్నబడిందా, లేక మయోసైటిస్ చికిత్సలో భాగంగా స్లిమ్ అయిందా అని అనుమానపడుతున్నారు. మరికొందరు సన్నబడినా.. హెల్దీగా ఉంటే చాలని చెబుతున్నారు. ఏదేమైనా సామ్ కొత్త లుక్ చూసి మాత్రం ఒక్కసారిగా అంతా షాకైనట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సమంత కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక సామ్ కెరీర్ విషయానికి వస్తే.. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో నవంబర్ 7వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన ప్రమోషన్స్ త్వరలో స్టార్ట్ కానున్నాయి. తన బర్త్ డే రోజు అనౌన్స్ చేసిన మా ఇంటి బంగారం మూవీలో లీడ్ రోల్ లో నటిస్తూనే ప్రొడ్యూస్ చేయనుంది సమంత. మరి ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు ఆమె ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.